ప్రభాత
# కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 06 జనవరి 2026

## ఇండస్ట్రీయల్ ఏస్టేట్‌లో త్వరలో మౌళిక వసతులు

### ఏపిఐఐసి డైరెక్టర్ మైఫోర్స్ మహేష్



మదనపల్లె, జనవరి 5 ప్రభాతవార్త : పట్టణంలోని ఇండస్ట్రియల్ ఏస్టేట్‌లో వారంరోజుల్లోగా మౌళిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకొంటానంటూ ఏపిఐఐసి డైరెక్టర్ మైఫోర్స్ మహేష్ తెలిపారు. సోమవారం ఆయన ఇండస్ట్రియల్ ఏస్టేట్‌లో అధికారులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏస్టేట్‌లోని మెయిన్ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజి నిర్మాణానికి ప్రణాళికలు సిద్దం చేసి త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. అదే విధంగా 6సబ్‌రోడ్డులు, దానికి సంబంధించిన డ్రైనేజి,వీధిదీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఏస్టేట్‌లోని పారిశ్రామిక వేత్తలతో కలసి సమస్యలపై వారితో చర్చించారు. ఏస్టేట్‌లో నీటి వ్యవస్థ బలోపేతానికి కూడా చర్యలు తీసుకొంటామన్నారు. రాష్ట్రంలోని మదనపల్లె ఇండస్ట్రియల్ ఏస్టేట్‌ను మోడల్ ఏస్టేట్‌లా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. గార్మెంట్స్ ప్యాక్టర్సీలో టైలర్ల కొరత ఉందని ప్రభుత్వం తరపున టైలర్ల శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేసి మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సందీప్‌రెడ్డి, రమణారెడ్డి, చిరంజీవి, రేవంత్, భారతి పాల్గొన్నారు.

## చిన్నారిని ఆప్యాయంగా పలకరించిన కలెక్టర్

మదనపల్లె, జనవరి 5 ప్రభాతవార్త :



చిన్నారిని పలకరిస్తున్న కలెక్టర్

పిజిఆర్‌ఎస్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌కు తల్లితో కలసి విచ్చేసిన చిన్నారిని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆప్యాయంగా పలకరించారు. దివ్యాంగురాలైన చిన్నారిని ట్రైసైకిల్‌లో కూర్చోపెట్టి కలెక్టర్ యోగక్షేమాలు అడిగి తెలుసుకొన్నారు. పెన్షన్‌తో పాటు మరి ఏదైనా కావాలా అంటూ కలెక్టర్ చిన్నారిని, పాప తల్లిని అడిగి తెలుసుకొన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేధికపై అర్జీదారులతో బిజీగా ఉన్న జిల్లా కలెక్టర్ ఒక్కసారిగా దివ్యాంగురాలైన చిన్నారినిచూసి కిందకు దిగి రావడం అందరిని ఆశ్చర్యపరించింది.

# రెవెన్యూ సమస్యల సమగ్ర పరిష్కారానికే రెవెన్యూ క్లినిక్స్

కడప, జనవరి 5 ప్రభాతవార్త :




ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సంబంధిత సమస్యలను మరింత సమగ్రంగా పరిష్కరించేందుకు "రెవెన్యూ క్లినిక్స్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని సభా భవన్ ఆవరణలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో నూతనంగా రెవెన్యూ సమస్యల అర్జీల స్వీకరించే ఆరు వేర్వేరు సమస్యలకు సంబంధించి "రెవిన్యూ క్లినిక్" కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్జీదారుల నుండి అర్జీలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ భూ వివాదాల శాశ్వత, సమగ్ర పరిష్కారానికి ప్రతి సోమవారం పిజిఆర్‌ఎస్ సేవలతో పాటు జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ ఆవరణం తో పాటు రెవెన్యూ డివిజన్ వారీగా జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించిన మేరకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు కూడా ప్రభుత్వం నుంచి అందాయన్నారు. ప్రత్యేకంగా ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమంలో తాసిల్దార్లు, ఆర్డీవో ఒకే చోట ఉండి, రికార్డులన్నింటిని సిద్ధంగా ఉంచుకుని, ఏదైనా గ్రీవెన్స్ వచ్చినప్పుడు అర్జీదారున్ని కూర్చోబెట్టి సావధానంగా విని అక్కడే పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. అడంగల్ లో మార్పులు చేర్పులు, మ్యుటేషన్స్, పట్టాదార్ పేరు మార్పులు, అసైన్మెంట్ పట్టా, ఎఫ్లైన్, జాయింట్ ఎల్పీఎం సబ్ డివిజన్, 22 ఏ చుక్కల భూముల సమస్యలు, రస్తా, స్మశాన వాటికల సమస్యలు, అలాగే జిల్లాలోని వివిధ మండలాల నుంచి అందిన భూ వివాదాలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆన్‌లైన్ రికార్డుల సవరణ, వారసత్వ నమోదు, ఆక్రమణలపై ఫిర్యాదులు తదితర అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలనే దిశగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రతి కౌంటర్‌లో కూడా ఒక తాసిల్దారు, కలెక్టరేట్ నుంచి సూపరింటెండెంట్, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ ఏర్పాటు చేయడం జరిగింది. వచ్చిన అర్జీదారుల సమస్యల కు సంబంధించి అర్జీలను కూడా కౌంటర్ లోనే రాస్తారు. మీసేవ ఏపీ సేవలో ఏదైనా డిజిటలైజ్ చేయాల్సి వస్తే ఎన్రోల్ చేయించి నిర్ణీత కాలపరిమితి లోగా పరిష్కరించేందుకు కృషి చేస్తారు. దీనిపై ఏదైనా ఫిర్యాదు అందిన తర్వాత దాని నమోదు నుంచి పరిష్కరించే వరకు తీసుకోవాల్సిన చర్యలపై తాసిల్దార్లకు, ఆర్డిఓలకు ప్రతివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలిస్తామన్నారు. సమస్యను పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలోకి వెళ్లారా లేదా, పరిశీలన చేశారా, ఫిర్యాదు పరిష్కరించిన తర్వాత అర్జీదారుకు ఆ ప్రతిని అందజేసినట్లు కూడా పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. మండల స్థాయి సమస్యలపై ప్రజలు కలెక్టరేట్‌కు వస్తే పరిష్కారం అవుతాయన్న అపోహను వదలి స్థానిక సమస్యలను స్థానికంగా ఉన్న ఆర్డిఓ, తాసిల్దారు అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించు కోవాలని పేర్కొన్నారు.

## నేడు జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత రాక

### రెండ్రోజుల పాటు జిల్లాలో పర్యటన



కడప,జనవరి 05 ప్రభాతవార్త : జిల్లాలో నేటి (మంగళవారం) నుంచి రెండ్రోజుల పాటు జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్ సవిత పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలి రోజు పర్యటనలో భాగంగా కమలాపురం నియోజక వర్గం వీఎన్‌పల్లి మండల కేంద్రంలో నష్ట పరిహారాన్ని రైతులకు మంత్రి సవిత అందజేయనున్నారు. అనంతరం నందలూరు మండలం యల్లంరాజు పల్లి గ్రామంలో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేయనున్నారు. అదే రోజు రాత్రి కడప ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో టీడీపీ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, నియోజక వర్గ ఇన్చార్జులతో ఇన్చార్జి మంత్రి సవిత భేటీ కానున్నారు. ఆ రాత్రి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఇన్చార్జి మంత్రి సవిత బస చేయనున్నారు. రెండో రోజు(జనవరి 07) బుధవారం కలెక్టరేట్ లో జరగనున్న డీఆర్సీ సమావేశంలో మంత్రి సవిత పాల్గొననున్నారు. సమావేశం అనంతరం జమ్మలమడుగులో జరుగుతున్న అండర్ 14 బాలికల జాతీయ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలను వీక్షించనున్నారని ఆ ప్రకటనలో తెలిపారు.

## బెట్టింగులకు బలైన యువకుడు

పెద్దమండెం, జనవరి 5, ప్రభాతవార్త

పెద్దమండెం మండలంలో ఓ యువకుడు బెట్టింగులకు పాల్పడి తన ప్రాణాన్ని బలితీసుకున్నాడు. మృతుడి తండ్రి శివానంద పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. సిద్ధవరం గ్రామం కోటగుట్టపల్లికి చెందిన గంపల శివానంద కొడుకు రెడ్డిశేఖర్(20), ఇంటర్ చదివి ఇంటిపట్టునే ఉంటున్నాడు. ఈ క్రమంలో తన మొబైల్ ఫోన్లో బెట్టింగ్ యాప్ తో గేమ్ ఆడి సుమారు లక్షల్లో పోగొట్టుకున్నాడు. ఆ అప్పులు తీర్చలేక ఉరి వేసుకుని మృతి చెందాడు. సమాచారం అందుకున్న పెద్ద బండిమీద ఎస్ఐ ఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. పంచనామా అనంతరం పోస్టు మార్టం కోసం, మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## మై స్కూల్ మై ఫ్రెండ్‌తో ఉత్తమ ఫలితాలు సాధించాలి

మదనపల్లి, జనవరి 5, ప్రభాతవార్త



మై స్కూల్ మై ఫ్రైడ్ కార్యక్రమం ద్వారా9,10వ తరగతి విద్యార్థుల అభ్యాసన ఫలితాలు మెరుగుపడాలని, వికసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని వినియోగించుకొని జిల్లాలోని చిన్న తరహా నీటిపారుదల చెరువులను నింపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను,సిబ్బందిని ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మదనపల్లి సబ్ కలెక్టర్, రాయచోటి, పీలేరు ఆర్‌డిఓ, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల తాసిల్దార్లు, హౌసింగ్ తదితర శాఖల సిబ్బందితోమై స్కూల్ మై ఫ్రైడ్ వికసిత్ భారత్ జి రామ్ జిపిజిఆర్‌ఎస్ ద్వారా అందే అర్జీల పరిష్కారం జిల్లాలో చేపడుతున్న ముఖ్యమైన ప్రాజెక్టులకు భూసేకరణ రీ సర్వే స్వామిత్వ స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మై స్కూల్ మై ఫ్రైడ్ కార్యక్రమం పై సమీక్షిస్తూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్న గెజిటెడ్ అధికారులు ఆయా పాఠశాలల్లో 9 మరియు 10 తరగతిలో చదువుతున్న విద్యార్థులకు గెజిటెడ్ అధికారులు రోల్ మోడల్ గా నిలిచి అభ్యసన ఫలితాలను పెంచాలన్నారు. జిల్లా పాలన యంత్రాంగం రూపొందించిన ఏఎన్ఎం విస్తా మొబైల్ అప్లికేషన్ లో సంబంధిత గెజిటెడ్ అధికారులు వారికి కేటాయించబడిన పాఠశాలల తనిఖీ, అభ్యసన వివరాలు తదితర అంశాలను పొందుపరచాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలపై సమీక్షిస్తూ ప్రజలకు నాణ్యమైన పరిష్కారాలను చూపాలని ఆదేశించారు. జిల్లాలో చేపడుతున్న ముఖ్యమైన ప్రాజెక్టులైన ఎమ్మెస్ ఎం ఇ పార్కుల ఏర్పాటు రైల్వే లైన్ క్రాసింగ్ పాయింట్ల ఏర్పాటు తదితర ప్రాజెక్టులకు అవసరమయ్యే భూ సేకరణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే పై సమీక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను మరియు స్పందిని ఆదేశించారు. వికసిత్భారత్ జిరామ్‌జి పథకాన్ని చెరువులకు నీటిని తీసుకువెళ్లే ఫీడర్ కాలువల పూడిక తీత తదితర పనులకు వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో పంపిణీ చేస్తున్న నూతన పట్టాదారు పాసు పుస్తకాలు, రీ సర్వే మరియు స్వామిత్వ అంశాలపై జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ రెవెన్యూ శాఖ మరియు సర్వే శాఖ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి, రాయచోటి మరియు పీలేరు ఆర్డిఓ శ్రీనివాస్, అన్ని మండలాల తాసిల్దారులు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు, ఇరిగేషన్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్

### రాష్ట్ర జంగమ కార్పొరేషన్ చైర్మన్ చంద్రశేఖర్



పీలేరు జనవరి 5 ప్రభాతవార్త: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత అభివృద్ధి చేసిన కార్యక్రమాలను ప్రజలకు రాష్ట్ర జంగమ కార్పొరేషన్ చైర్మన్ చంద్రశేఖర్ అవగాహన కల్పించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించిన వరాలుగా తెలిపారు. దాదాపుగా 60 సంక్షేమ పథకాలను అందించామన్నారు. తల్లికి వందనం : రూ.10,090 కోట్లు చెల్లింపు, 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం అందించారు. స్త్రీ శక్తి : ఆగస్ట్ 15 నుంచి పథకం ప్రారంభం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇప్పటి వరకు 3.25 కోట్ల ప్రయాణాలు. ఇప్పటి వరకు ఈ పథకానికి రూ.1,144 కోట్ల వ్యయం చేశారు.

మిగతా 2వ పేజిలో

## బంగారం కోసం మామను హత్య చేసిన అల్లుడు



పుంగనూరు రూరల్ డిసెంబర్ 5 ప్రభాతవార్త

పట్టణంలో మానవ సంబంధాలను కుదిపేసే దారుణ ఘటన చోటుచేసుకుంది. బంగారు నగలు తిరిగి ఇవ్వమని అడిగిన మామ శంకరప్ప 60ను అల్లుడు వీర మోహన్ రెడ్డి 42 బండరాయితో కొట్టి హత్య చేసినట్లు సీఐ సుబ్బారాయుడు సోమవారం తెలిపారు వివరాల ప్రకారం ఏడాది క్రితం శంకరప్ప భార్య మృతి చెందడంతో, ఆమెకు సంబంధించిన బంగారు నగలను తన కూతురికి ఇచ్చాడు. ఇటీవల భార్య సంవత్సర కర్మలు సంవత్సరీకం నిర్వహించేందుకు ఆ నగలను తిరిగి ఇవ్వమని అల్లుడిని శంకరప్ప కోరాడు. అయితే నగలు ఇవ్వడానికి అంగీకరించని అల్లుడు, మామ మధ్య మాటామాట పెరిగి ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో ఆగ్రహంతో వీర మోహన్ రెడ్డి శంకరప్పపై బండరాయితో దాడి చేయగా, తీవ్ర గాయాలతో శంకరప్ప మృతి చెందినట్లు సమాచారం. అనంతరం ఈ ఘటనను బయటకు రాకుండా గుట్టుచప్పుడు కాకుండా అంతిమ క్రియలు నిర్వహించేందుకు అల్లుడు ప్రయత్నించినట్లు తెలిసింది. ఈ ఘటనపై అనుమానం కలిగిన మృతుడి కోడలు రమ్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు వీర మోహన్ రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

## రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌కు కేంద్రం అనుమతులివ్వాలి



పులివెందుల, జనవరి 5 , ప్రభాత వార్త : కేంద్రం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు పర్యావరణ తదితర అన్ని రకాల అనుమతులు మంజూరు చేయాలని సోమవారం వైఎస్సార్సీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పార్లమెంట్‌లో డిమాండ్ చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అంశాన్ని గురించి ఆయన మాట్లాడుతూ ఎండలబారిన రాయలసీమ ప్రాంతంలో సంవత్సరాలుగా కొనసాగుతున్న నీటి కొరత సమస్యకు ఈ ప్రాజెక్ట్ అత్యంత కీలకమన్నారు. సాంప్రదాయ గ్రావిటీ ఆధారిత ప్రాజెక్టుల కంటే భిన్నంగా, తక్కువ రిజర్వాయర్ నీటిమట్టంలోనూ నీటిని ఎత్తిపోసేలా ఈ ప్రాజెక్ట్‌ను శాస్త్రీయంగా రూపొందించారని, అందుకే రాయలసీమ నీటి భద్రతకు ఇది అత్యవసరమని ఆయన డిమాండ్ చేశారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్ మోహన్ రాజు


పట్టాదారు పాసుపుస్తకాలు రైతుకు అందజేస్తున్న జగన్మోహన్ రాజు

రాజంపేట, జనవరి 5 ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు అన్నారు. సోమవారం వీరబల్లె మండలం ఒదివీడులో రైతులకు పట్టా పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు భూ హక్కుల విషయంలో ఎదురవుతున్న సమస్యలను తొలగిస్తూ కూటమి ప్రభుత్వం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను ముద్రించి పంపిణీ చేస్తోందన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రీ సర్వే పేరుతో జరిగిన గందరగోళానికి స్వస్తి పలుకుతూ,రైతులకు భరోసా నిచ్చేలా పాస్ పుస్తకాల పంపిణీ జరుగుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నూతన పాస్ పుస్తకాలను అధునాతన సాంకేతికతతో రూపొందించామన్నారు. ఇందులో భూమి విస్తీర్ణంతోపాటు,భూమికి సంబంధించిన మ్యాప్,భద్రత కోసం క్యూఆర్ కోడ్ వంటి ప్రత్యేకతలు ఉన్నాయని ఆయన తెలియజేశారు. రైతుకు భూమిపై పూర్తి హక్కు కల్పించడమే కాకుండా,ఏటువంటి వివాదాలకు తావు లేకుండా, పారదర్శకమైన రికార్డులను అందించడమే రాజముద్రతో కూడిన నూతన పాస్ పుస్తకాల లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఎం. భానుగోపాల్ రాజు, తాసిల్దార్ ఖాజాబీ, ఎంపీడీవో జవహర్ బాబు, డిప్యూటీ ఎంపీడీవో జ్యోతిశ్వర్, ఏపీవో చంద్రకళ, పంచాయతీరాజ్ ఏఈ నాగూర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రసాద్ పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

కడప క్రైం, జనవరి 5, ప్రభాతవార్త:




కడప జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పాల్గొని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వద్ద ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 81 ఫిర్యాదులు పీజీఆర్‌ఎస్‌కు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తేవచ్చన్నారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తామన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌పై సస్పెన్షన్ వేటు

**మహిళా చిరుద్యోగుల పై లైంగిక వేధింపులే కారణం**

**వారం కిందటే సాక్ష్యాలతో సహా అధికారులకు అందిన పిర్యాదులు**

**ఇన్చార్జి కమిషనర్‌గా సురేష్ బాబు బాధ్యతలు స్వీకరణ**


కమిషనర్ రాముడు

పులివెందుల జనవరి 5 ప్రభాతవార్త : పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు మహిళా చిరుద్యోగులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడంటూ ఆరోపిస్తూ ఉన్నత అధికారులకు వారం కిందటే సాక్ష్యాలతో సహా పిర్యాదులు వెళ్లడంతో శాఖ పరమైన చర్యలు తీసుకున్నారు. సీడీఎమ్ఏ కార్యాలయంలో రిపోర్ట్ చేసుకోవాలని సోమవారం ఆదేశాలు రావడంతో కమిషనర్ రాముడు బయలుదేరి వెళ్లారు. పులివెందుల ఇన్‌ఛార్జ్ కమిషనర్‌గా డీఈసీ సురేశ్ బాబును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల మున్సిపల్ కమిషనర్ రాముడుపై వేధింపుల ఆరోపణలు రావడం అందుకు సంబంధించి పాలక మండలి ఛైర్మన్ వాస్తవాల్ని వారం కిందటే సాక్ష్యాలతో సహా శాఖా ఉన్నత అధికారు లకు పిర్యాదు వెళ్ళిందని ఆ మేరకు విచారణ చేసి అధికారులు ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం.

### ఇంచార్జ్ కమిషనర్‌గా సురేష్ బాబు

పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడుపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడంతో ఆయన స్థానంలో మునిసిపల్ ఇంచార్జ్ కమిషనర్ గా సురేష్ బాబు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ తాత్కాలికంగా నన్ను ఇంచార్జ్ కమిషనర్‌గా నియమించడం జరిగిందన్నారు. కొత్త కమిషనర్ వచ్చేవరకు బాధ్యతలు నిర్వహిస్తానన్నారు.

## డ్రోన్ టెక్నాలజీ సాయంత నేరాలకు అడ్డుకట్ట

కడప క్రైం, జనవరి 5, ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు టెక్నాలజీ సాయంతో నేరాలకు అడ్డుకట్టకు పోలీసులు చర్యలు చేపట్టారు. సోమవారం నగరంలోని సాయిపేటలో వాటర్ ట్యాంకు వద్ద బహిరంగ మద్యపానం చేస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి 6 బీర్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీసు అధికారులు స్పెషల్ పార్టీ సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మరియు డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో టు టౌన్ సీఐ జి.ప్రసాద్ రావు ఆధ్వర్యంలో కడప నగరం టు టౌన్ పీఎస్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో కడప సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ సిబ్బంది దాడులు నిర్వహించారు. సోమవారం నగరంలోని టు టౌన్ పీఎస్ పరిధిలో సాయిపేట, అల్మాస్‌పేట, దొరల గోరీలు, బిస్మిల్లానగర్ తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు. ప్రజలు గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాలు సంబంధించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 112కు తెలియజేయాలని డీఎస్పీ సూచించారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. దాడుల్లో స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారమే పోలీసుల ప్రథమ కర్తవ్యం



మదనపల్లెక్రైమ్, జనవరి 5 ప్రభాతవార్త. ప్రజల సమస్యల పట్ల పోలీసులు జవాబుదారీతనంతో మెలిగి, బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం చేశారు. సోమవారం మదనపల్లి డిఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ స్వయంగా పాల్గొని బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ నేరుగా ముఖాముఖి మాట్లాడారు. భూ వివాదాలు, కుటుంబ కలహాలు, సైబర్ నేరాలు, వేధింపులపై వచ్చిన అర్జీలను పరిశీలించారు. భూ వివాదాలు, కుటుంబ కలహాలు, సైబర్ నేరాలు, వేధింపులపై వచ్చిన అర్జీలను పరిశీలించారు. బాధితుల సమస్యలను విన్న వెంటనే, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, క్షేత్రస్థాయిలో వాస్తవాలను విచారించి తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారులకు న్యాయం జరిగినట్లు నిర్ధారించుకోవడమే కాకుండా, తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికను ప్రధాన కార్యాలయానికి పంపాలని అధికారులకు సూచించారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడికి భరోసా కల్పించాలన్నారు. సమస్య ఏదైనా సరే, చట్ట పరిధిలో త్వరితగతిన పరిష్కరించినప్పుడే పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరుగుతుంది అని ఎస్పీ అన్నారు. అక్రమ వడ్డీ వ్యాపారాలు చేస్తూ సామాన్యులను పీడించే వారిపై, ఆన్‌లైన్ మోసాలకు పాల్పడే సైబర్ నేరగాళ్ళు, మహిళలపై వేధింపులకు దిగే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, మదనపల్లి డిఎస్పీ మహేంద్ర, సి ఐ లు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్ రక్షణ కవచం..

### - హెల్మెట్‌ధారణ ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ..

కడప క్రైం, జనవరి 5, ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు సోమవారం కొండాపురం పట్టణంలో హెల్మెట్ ప్రాధాన్యత వివరిస్తూ కొండాపురం సీఐ రాజా, సిబ్బంది హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రాణాలు కాపాడే రక్షణ కవచం హెల్మెట్ అని వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించి ప్రాణాలు రక్షించుకోవాలని సూచించారు. జాతీయ రాష్ట్ర రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనదారులే మరణిస్తున్నారని హెల్మెట్ లేకపోవడం వల్లే మరణాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపడంతో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి బయట పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. యువత అత్యుత్సాహంతో అతి వేగంగా వాహనాలను డ్రైవింగ్ చేసి రోడ్డు ప్రమాదాల బారిన పడకూడదన్నారు. మద్యం సేవించి సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం చట్టవిరుద్ధమన్నారు.



## స్వచ్ఛ సంక్రాంతి కరపత్రాలు ఆవిష్కరన

మదనపల్లి జనవరి 5 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం మదనపల్లి మండలం,కురవంక పంచాయతీలో వికసిత్ భారత్ విబి జి రామ్ జి స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ పంచాయతీ గ్రామసభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ పసుపులేటి చలపతి హాజరై కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీలను చెత్తరహిత పంచాయతీలుగా ప్రకటించడానికే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయన్నారు.ఉపాధి హామీ పథకానికి మరింత ఊతమిచ్చే విధంగా విబి జి రామ్ జి పేరు ప్రకటించి 125 రోజులు పనిదినాలు కల్పించడం జరుగు తుందన్నారు. అదేవిధంగా పంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలలో చేపట్టిన చర్యలను ప్రజలకు వివరించామన్నారు. బిఫోర్ అండ్ ఆఫ్టర్ ఫోటో ఎగ్జిబిషన్ ప్రదర్శించడం జరిగిందన్నారు. మోలిక సదుపాయాల కల్పన,మెరుగైన పారిశుద్ధంలో కురవంక పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిద్దామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు నాగరాజ, కృష్ణమూర్తి గ్రామ సచివాలయ సిబ్బంది, పంచాయతీ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలు

**పీలేరు, జనవరి 5 ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాదంలో సుమో డ్రైవర్ కు తీవ్ర గాయాలైన సంఘటన పట్టణ శివారు ప్రాంతం వెంకటాద్రి ఇండ్లు ఇద్ద సోమవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలిలావున్నాయి. కేవీపల్లె మండలం గోరంట్లపల్లె పంచాయతీ బెస్తపల్లెకు చెందిన పి. యల్లప్ప (45) తోపాటు అదే గ్రామానికి వెంకటరమణ, కె.వి.పల్లి పంచాయతీ నక్కలదిన్నెవడ్డిపల్లెకు చెందిన శేషు. అంజి నలుగురు సుమోలో పీలేరు నుంచి స్వగ్రామానికి బయలుదేరారు. రాయచోటి వైపు నుంచి చిత్తూరు వైపు వెలుతున్న లారీ వెంకటాద్రిళ్ల వద్ద సుమోను ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ యల్లప్పకు కుడిచేయి పూర్తిగా తొలిగిపోయింది. మిగిలిన వారు స్వల్పగాయాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం పీలేరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

**బద్వేలు, జనవరి 5, (ప్రభాత వార్త) :**



37 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా స్థానిక ఎం వి ఐ కార్యాలయంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి వారిచే సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర్యప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చెకప్ చేసుకోవాలని డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావు పుష్పగిరి కంటి ఆసుపత్రి డాక్టర్ సూర్య ప్రకాష్ డాక్టర్ అమర్నాథ్ రెడ్డి , సురేష్, హాస్పిటల్ సిబ్బంది డ్రైవింగ్ స్కూల్ చెన్నయ్య, నాగరాజు, సుమో ఓనర్లు, డ్రైవర్లు, హోంగార్డ్ వెంకటేష్, ఓబులేసు, టూ వీలర్స్ షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మనపల్లిలో గ్రామసభలు

**నిమ్మనపల్లి జనవరి 5 ప్రభాతవార్త**



మండలం నందలి బండ్లపై తవళం మరియు ముష్టూరు గ్రామపంచాయతీ నందు గ్రామ సభలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో వికసిత్ భారత్ జి రామ్ జి మరియు స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించడం జరిగినది స్వచ్ఛ సంక్రాంతి లో భాగంగా జనవరి 14 14వ తేదీ సంక్రాంతి మునుపే ప్రతి పంచాయతీ క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలని చెత్త ఎక్కడ వేయరాదని చెత్త కొరకు వచ్చే వాహనాల్లో మాత్రమే చెత్తను వేయాలని ఎక్కడైనా పెద్ద పెద్ద దెబ్బలు ఉంటే వాటిని కూడా క్లియర్ చేయాలని ప్రజలకు సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మరియు స్థానిక సర్పంచులు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**కలికిరి, జనవరి 4, ప్రభాతవార్త:**



మండల మేజర్ పంచాయతీ, వీఆర్ఏగా పనిచేస్తూ మృతి చెందిన వీఆర్ఏ ముల్లంగి లక్షుమయ్య(75) కుటుంబానికి సోమవారం కలికిరి మండలం డిప్యూటీ తహసీల్దార్ వెంకట రమణారెడ్డి, వీఆర్వో ప్రసాద్‌రెడ్డి రూ.25వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. కలికిరి మేజర్ పంచాయతీ వీఆర్ఏగా గత 70 సంవత్సరాలుగా లక్షుమయ్య ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాడు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. దీంతో ప్రభుత్వం అంత్యక్రియలకు సహాయ నిమిత్తం రూ.25వేలు నగదును డిప్యూటీ తహసీల్దారు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం వీఆర్వోలు, వీఆర్ఏలు వెళ్లి వీఆర్ఏ ముల్లంగి లక్షుమయ్య కుటుంబానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తమ కుటుంబానికి రెవెన్యూ శాఖ అండగా ఉంటుందని డిప్యూటీ తహసీల్దారు భరోసా ఇచ్చారు.

## 8 యర్రచందనం దుంగలు స్వాధీనం

**సుండుపల్లి, జనవరి 05, ప్రభాతవార్త :**



జగన్నాధ సింగ్, IFS, డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్, అన్నమయ్య జిల్లా శ్రీనివాసులు, సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ మదనపల్లి, వై.చంద్రశేఖర్ రెడ్డి, ఆదేశానుసారం రాయవరం సెక్షన్, ముడుంపాడు బీట్, శేషాచలం రిజర్వ్ ఫారెస్ట్ లో 04 కుమ్లింగ్ చేస్తుండగా 05 అర్ధరాత్రి 12.30 గంటల కు ఎర్రచందనం స్మగ్లర్సు మాకు ఎదురుపడినారని,మేము వారిని వెంబడించగా వారందరు ఎర్రచందనం దుంగలు అక్కడే పారేసి స్మగ్లర్లు అందరు పారిపోవడం జరిగిందని, 8 ఎర్రచందనం దుంగలు దొరికినాయని డిఆర్ఓ రమేష్ బాబు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రాయవరం సెక్షన్, ఏ. అంజనా స్వాతి, ఎఫ్బి ఓ, వెంకటేష్, ఎఫ్బి ఓ సుబ్బారెడ్డి, ఏబిఓ, మరియు ప్రొటెక్షన్ వాచర్ల అందరు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సంక్రాంతి వికసిత్ భారత్

**రామసముద్రం జనవరి 5 ప్రభాతవార్త**



మండలంలోని ఊలపాడు గ్రామ పంచాయతీ లో సోమవారం స్వచ్ఛ సంక్రాంతి, వికసిత్ భారత్ జి రామ్ జి అంశాలపైన నిర్వహించిన గ్రామసభ లో డిప్యూటీ ఎంపీడీఓ గపూర్ పంచాయతీ సెక్రటరీచైతన్య సర్పంచ్ కె రెడ్డెమ్మ , రవి కుమార్, కృష్ణం రాజు, తిమ్మయ్య, మహేష్, శివప్ప తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీఓ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత గురించి,చెత్తని సేకరించే విధానం గురించి క్లుప్తంగా వివరించారు, అందులో తడిచెత్త మరియు పొడిచెత్త గురించి ప్రజలలో అవగాహన కల్పించారు.అలాగే ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రతి రోజు క్లోరినేషన్ చేయాలనీ, నీటి తొట్లు ప్రతి 15రోజులకి శుభ్రపరచాలన్నారు. సంక్రాంతి కి గ్రామంలో చెత్త రహిత గ్రామాలు గా తీర్చి దిద్దాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు,నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**దువ్వూరు, జనవరి 05, ప్రభాతవార్త:**
ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ సంజీవరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే సమస్యలను నిర్ణీత కాలంలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అందుకు అనుగుణంగా ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రస్తుతం రెవెన్యూ లో వచ్చే సమస్యలపై పలు సంస్కరణలను ప్రభుత్వం చేపట్టిందని వాటి ద్వారా త్వరలో పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మీనారాయణ, ఏఈలు వెంకట శివకుమార్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా కె. అనిల్ కుమార్

**పులివెందుల, జనవరి 5 , ప్రభాతవార్త :**
కడప జిల్లా బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా కె. అనిల్ కుమార్‌ను నియమించినట్లు బీజేపీ కడప జిల్లా అధ్యక్షులు జంగిటి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కె. అనిల్ కుమార్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించినందుకు జిల్లా అధ్యక్షులు జంగిటి సుబ్బారెడ్డి కి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ మరియు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశి భూషణ్ రెడ్డికి, అలాగే ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శివ నాయక్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతను పూర్తి స్థాయిలో నెరవేర్చుతూ, కడప జిల్లాలోని ఎస్టీ వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, వారి సమస్యలపై న్యాయం జరిగేలా పార్టీ ద్వారా పోరాడతానని ఆయన తెలిపారు.

## ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు

**దువ్వూరు, జనవరి 05, ప్రభాతవార్త:**
స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దువ్వూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది మండలంలోని ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలను నిర్వహించారు. నీ కంటి పరీక్షలను దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సురేష్ బాబు, కంటి సహాయకుడు చంద్రమోళి ఆధ్వర్యంలో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి వారికి తగిన సూచనలను, మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల కు కంటి పరీక్షలు నిర్వహించడం పట్ల ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భూషణం సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ సంక్రాంతిని విజయవంతం చేద్దాం

**వేంపల్లె జనవరి:05:(ప్రభాత వార్త)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఇఓ నాగభూషణం రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్య సమస్య తలెత్తకుండా ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. స్వచ్ఛ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పంచాయతీగా తీర్చిదిద్దుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ పోటిలకు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఎంపిక



**వేంపల్లె :జనవరి:05:(ప్రభాత వార్త)**
హ్యాండ్‌బాల్, సాఫ్ట్ బాల్ సౌత్ జోన్ టోర్నమెంట్ పోటిలకు ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఎంపికయ్యారు. ఇంటర్ యూనివర్సిటీలో రాణించిన విధ్యార్థులు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ పోటీల్లో ఆర్జియూకేటీ జట్టుకు ఎంపిక కావడం విశేషమని డైరెక్టర్ కుమారస్వామి గుప్తా వెల్లడించారు. ఈనెల 3,4 తేదిల్లో నిర్వహించిన ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో తమ అధ్భుతమైన ప్రదర్శన, ప్రతిభ ద్వారా విద్యార్థులు సత్తా చూపారు. దీంతో డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవికుమార్,ఫీజికల్ డైరెక్టర్ శంషాబాద్ బేగం, వ్యాయామ అధ్యాపకులు పివి రమణారెడ్డి, బాలఓబయ్య, హర్షం వ్యక్తం చేసి, విద్యార్థులను అభినందించారు. అలాగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ పోటీల్లో విజయాన్ని నమోదు చేసుకుని యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## రాజకీయంగా దెబ్బతీసేందుకే భూఆరోపణలు

### మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్

**మదనపల్లె, జనవరి 5 ప్రభాతవార్త :**



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

రాజకీయంగా తనను దెబ్బతీసేందుకే తనపై భూ ఆరోపణలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఇటీవల తనపై లోకాయుక్త ద్వారా భూ ఆరోపణలు వచ్చినట్లు పత్రికల్లో వెలవడడం అవాస్తవం అన్నారు. లోకయుక్త జడ్జిమెంటులో తనపేరు లేదన్నారు. కొందరు కావాలనే తనపై ఆరోపణలు చేశారన్నారు. 2021లో మిట్టిపట్టాను తాను కొనుగోలు చేశానని హైకోర్టు సూచనల మేరకే తాను మిట్టి పట్టాను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. మాజీ సైనికులకు ఈ భూమికి సంబంధించి ఎలాంటి హక్కు లేదన్నారు. టూసీ పట్టాలు కేవలం రైతు కూలీలకు మాత్రమే ఇస్తారని మాజీ సైనికులకు ఇవ్వరని తెలిపారు. తాను చట్టపరంగా స్టాంప్‌డ్యూటీ కట్టి రిజిస్టర్ చేసుకోవడం జరిగిందన్నారు. అయితే కొందరు ఈ భూమిపై కోర్టును ఆశ్రయించడంతో ప్రస్తుతం కోర్టులో కేసు జరుగుతోందన్నారు. హైకోర్టు తీర్పు ప్రకారం భూమికి సంబంధించి తాను నడుచుకోవడం జరుగుతోందన్నారు. గిట్టనివారు చేసే తప్పుడు భూ ఆరోపణలు నమ్మవద్దంటూ ఆయన తెలిపారు.

## రాయలసీమ ప్రాజెక్టులపై వైసిపికి అవగాహన లేదు

### పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పఠాన్‌ఖాదర్‌ఖాన్

**మదనపల్లె, జనవరి 5 ప్రభాతవార్త :**



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

రాయలసీమ ప్రాజెక్టులపై వైసిపి నేతలకు అవగాహన లేదని తెలుగు దేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పఠాన్‌ఖాదర్‌ఖాన్ తెలిపారు. సోమవారం పార్లమెంటరీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లెకు చెందిన వైసిపి నాయకులు అజ్ఞానంతో మాట్లాడుతున్నారని, వైకాపా నియోజకవర్గ సమన్వయ కర్త నిస్సార్‌అహ్మద్‌కు ప్రాజెక్టులపై కనీస అవగాహన లేదన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల దుస్థితికి నాటి వైసిపి ప్రభుత్వమే కారణం అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుమతులు లేకుండానే స్వార్థ ప్రయోజనాల కోసం మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టిన విషయం తెలిసిందే అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై అవాస్తవ ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే వైకాపా నాయకులు అజ్ఞానంతో ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి గౌరవ అధ్యక్షులు నాగూర్‌వల్లి, నాయకులు మోహన్‌రెడ్డి, జయ మ్మ, రఫి తదితరులు పాల్గొన్నారు.

## చేపల చెరువు ద్వారా పంచాయతీకి ఆదాయం

**కె.వి పల్లి జనవరి 5 ప్రభాతవార్త:**
మండలంలోని గర్నిమిట్ట పంచాయతీలో సోమవారం సర్పంచ్ రమణమ్మ ఆధ్వర్యంలో చేపల చెరువు వేలంపాట ద్వారా పంచాయతీకి 68 ఆదాయం వచ్చినట్లు ఈ ఓ పి ఆర్ డీ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత వేలంపాటిదారులు పాల్గొన్నారు.



## తెలుగు మహాసభల్లో కవి మునిగోపాలక్రిష్ణకు సన్మానం

**మదనపల్లె, జనవరి 5 ప్రభాతవార్త :**



సన్మానిస్తున్న దృశ్యం

ప్రపంచ తెలుగు మహాసభల్లో అన్నమయ్య జిల్లా రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలక్రిష్ణను ఘనంగా శాలువలతో, ప్రసంశాపత్రాలు, జ్ఞాఫికలను అందజేసి సన్మానించారు. గుంటూరులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభ కవిసమ్మేళనంలో ఆయన పాల్గొని ఆయన రచించిన కవిత 'తెలుగు మాటల సౌందర్యం' తెలుగు గొంతు చేసే ప్రతి శబ్దం అనే కవితను ఆయన చదివి వినిపించారు. ప్రపంచ తెలుగు మహాసభ కవిసమ్మేళనకు ఆంధ్రప్రదేశ్ సార్వస్వతపరిషత్ తరపున ఆయన హాజరయ్యారు. డాక్టర్ మునిగోపాలక్రిష్ణ సన్మానించడం పట్ల మదనపల్లె రచియితల సంఘం నాయకులు అభినందించారు.

## గ్రామం పరిశుభ్రంగా పెట్టుకోవాలి

**సిద్ధవటం జనవరి 5 ప్రభాతవార్త**



మండలంలోని భాకరాపేట గ్రామ సచివాలయంలో సోమవారం గ్రామ సర్పంచ్ తుర్ర చిన్నక్క అద్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరు ఆనందంగా ఆయా గ్రామాల్లో జరుపుకోవడానికి గ్రామాలు పరిశుభ్రంగా పెట్టుకునేందుకు స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ ఏర్పాటుచేసి ప్రజలకు అవగాహనకల్పించారు ఈ సందర్భంగా సర్పంచ్ తుర్ర చిన్నక్క మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అన్ని సామాజిక వర్గాల ప్రజలు ఎంతో ఆనందంగా జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ అని ప్రతి ఒక్కరూ గ్రామం పరిశుభ్రంగా పెట్టుకొని ఆదర్శంగా నిలబడాలని తెలిపారు. టిడిపి పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య మాట్లాడుతూ గ్రామ సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉంటూ సర్పంచ్ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కారం చేస్తున్నారన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీల పనులు చేసినందుకు పని దినాలు పంచి వారికి ఉపాధి చూపించడం పట్ల ఎన్నో కుటుంబాలకు ఒక ఆసరాగా ఎన్డీఏ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుర్ర చిన్నక్క, పంచాయతీ సెక్రెటరీ శ్రీధర్, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య, సర్పంచ్ ప్రతినిధి, తుర్ర ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నరసింహారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పుల్లయ్య, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బద్వేల్ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేయండి

**పోరుమామిళ్ల రూరల్, జనవరి 5 ప్రభాతవార్త:**



జిల్లా మార్కెట్ యార్డ్ జెడి రామాంజనేయులు ను సోమవారం బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఇటీవల ఏర్పాటు చేసిన రైతు బజారు గురించి వివరించమన్నారు. అదేవిధంగా కలసపాడు మండలం ఎగువ రామాపురం సమీపంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని కోరమన్నారు. ఆయన స్పందిస్తూ వెంటనే సంబంధిత స్థలాన్ని పరిశీలించి నివేదిక పంపించాలని సూచించా రన్నారు. పుల్లివీడు గ్రామ సమీపంలో నిర్మిస్తు నిలిచిపోయిన మార్కెట్ గోడౌన్ గురించి తెలిపామన్నారు. సంబంధిత రికార్డును పరిశీలించి అంచలంచలుగా అభివృద్ధి చేద్దామని హామీ ఇచ్చారన్నారు. ఆయనతో పాటు కాసినయన టిడిపి నాయకుడు పోలిరెడ్డి ఉన్నారు.

## చెత్తను తొలగించి ప్రజలను కాపాడండి

**పోరుమామిళ్ల రూరల్, జనవరి 5 ప్రభాతవార్త:**



మండలంలోని మల్లకతువా నుంచి రంగసముద్రం చెరువుకు నీరు వెళ్లే ప్రధాన బెల్లగోడు కాలువ ముళ్ల పొదలు, చెత్త, చెదారం పిచ్చి మొక్కలతో, బ్రాందీ షాపులో తాగి పడేసిన డిస్పోజ్ గ్లాసుల ను వేసి పూడికతో నింపి వ్యాధులు ప్రభలేందుకు కారణంగా నిలు స్తోందని సీపీఐ బద్వేలు ఏరియా కార్యదర్శి పిడుగుమస్తాన్ డిమాండ్ చేశారు. సోమవారం మండల సహాయ కార్యదర్శి కోడూరు కేశవ కార్యకర్తల తో బెల్లగోడు కాలువ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలంలోని పెద్ద చెరువు నుండి మల్లకతువా ద్వారా రంగసముద్రం చెరువుకు నీరు వెళ్లే ప్రధాన బెల్లగోడు కాలువ లో చెత్త, పిచ్చి మొక్కలు, పూడిక తీయక, రెండు వైపులా తుమ్మచెట్లుదట్టంగా పెరిగి పంటకాలవ ఉన్నదో లేదోతెలి యని పరిస్థితి కలిగి ఉందన్నారు. కాలవలో పేరుకుపోయిన వ్యర్థపదా ర్థాలుకుళ్ళి విపరీతమైన దుర్వాసన తో చితానంద్ నగర్ నుండి,పాత ఉజ్వల స్కూల్ వరకు 12 వీధులకు చెందిన ప్రజలు ఇండ్లలోని డ్రైనేజీనీళ్లు ఈ పంట కాలవలోకి వెళ్లాల్సి ఉందన్నారు. ఇరిగేషన్ అధికారు లు, నీటి సంఘం చైర్మన్లు, అందరికీ ఈ కాలువ గురించి తెలిసినప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా కాలువకు మరమ్మతు లు చేసి చెరువు కు నీళ్ల సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ నాయకులు ప్రసాద్, శ్రీనివాసులు, విజయ్, కుమార్, ప్రజాసం ఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## దానదర్మాలకు ప్రతీకగా దేవతి భగవన్నారాయణ

**బద్వేలు అర్బన్ జనవరి 05 ప్రభాతవార్త :**
ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు దేవతి భగవన్నారాయణ జన్మ దినోత్సవం పురస్కరించుకొని కడప జిల్లా బద్వేల్ పట్టణంలో వల్లంకొండు వెంకటరమణ, మెంట వెంకట నాగేంద్ర, కొని జేటి చంద్రశేఖర్, కొలిశెట్టి సుబ్రహ్మణ్యం తో పాటు పలువురు విలేకరుల ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహంలోని అనాధ వృద్ధులకు రకరకాల ఫ్రూట్స్ తినుబండారాలు పంపిణీ కార్యక్రమాలు చేపట్టి అనంతరం అక్కడ ప్రత్యేక కేక్ కట్ చేయించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అనంతరం సీమ్నాక్ 50,పడకల ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు డయాలసిస్ పేషెంట్లకు ఫ్రూట్స్ పండ్లు వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో బాలాజీ గ్రూప్ యం,డి కుప్పం వెంకట సుబ్బారావు,మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్,పబ్బతి సత్యనారాయణ,వాసవి క్లబ్ ప్రెసిడెంట్ భూపాలం రాఘవ, సెక్రెటరీ చిందుకూరి వెంకటరమణ,ట్రెజరర్ బైసాని సుమంత్ కుమార్, వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ చాటకొండ కోటేశ్వరమ్మ, సెక్రెటరీ చిప్పగిరి వెంకటసుబ్బమ్మ, ట్రెజరర్ బచ్చు పార్వతమ్మ,ఆర్యవైశ్య మహిళా మండలి స్టేట్ అధ్యక్షురాలు కొండపల్లి దేవి,ఆర్యవైశ్య మహిళా మండలి ప్రెసిడెంట్ దేవతి లలిత, ఆర్యవైశ్య మహిళా మండలి మాజీ ప్రెసిడెంట్ చింతకుంట ధనమ్మ,తులసి వరలక్ష్మి, వల్లంకొండ ధనమ్మ, తో పాటు పలువురు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు దేవతి భగవన్నారాయణ దాన ధర్మలకు ప్రతీకగా సేవలు అభినందనియమన్నారు, వారికి వారి కుటుంబ సభ్యులకు కలియుగ ప్రత్యక్ష దైవమున శ్రీ వెంకటేశ్వర స్వామి, లక్ష్మీ నరసింహ స్వామి, అభయాంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుపేద ఆర్యవైశ్యులకు చేయూతనిస్తూ వారి వారి సమస్యల పరిష్కారానికి వారు వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందించాలని కోరారు, అనంతరం నూతనంగా ఎన్నికైన వాసవి వనిత క్లబ్ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలపడం జరిగింది.



మొదటిపేజి తరువాయి

## సూపర్ సిక్స్ పథకాలు - సూపర్ హిట్

దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం. అన్నదాత సుఖీభవ, దీపం-2 సిలిండర్ల పంపిణీ, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, మత్స్యకార భరోసా, నేతన్నలకు ఉచిత విద్యుత్, ఆటో డ్రైవర్ల సేవలో ఏడాదికి రూ.15 వేలు, అన్నా క్యాంటిన్ ద్వారా భోజనాలు, గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు, వివాదాలకు తావివ్వకుండా ప్రత్యేక కార్పొరేషన్‌లు ఏర్పాటు, పాస్టర్లకు, ఇమాం, మోజన్లకు గౌరవ వేతనం పురోహితులకు నెలకు రూ.15వేలకు పెంపు, నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25వేల పెంపు, జూనియర్ లాయర్లకు రూ.10వేల గౌరవ వేతనం, మెగా డీఎస్సీ ముఖ్యమంత్రి తొలి సంతకం, రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు. మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణం, గాడిలో పంచాయతీరాజ్ వ్యవస్థ. పల్లెపండుగ ద్వారా గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, ఇళ్లు లేని పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఉచితంగా స్థలం, విద్యా వ్యవస్థలో పెనుమార్పులు డేటా డ్రివెన్ డెసిషన్స్, విపత్తుల నిర్వహణ, పీ4. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్ల అభివృద్ధి వంటి పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింపచేశారు.

## దారి సమస్యను పరిష్కరించండి

### జిల్లా కలెక్టరేట్ వద్ద గ్రామస్థులతో మాలమహానాడు ధర్నా

**మదనపల్లె జనవరి 5 ప్రభాతవార్త**
మదనపల్లె మండలం, కోళ్లబైలు పంచాయతీ, మిట్టమర్రివాండ్లపల్లి ఎస్సీ కాలనీకి ఉన్న దారి సమస్యను పరిష్కరించాలని మాల మహానాడు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద మిట్టమర్రి వాండ్లపల్లి గ్రామస్తులతో మాల మహానాడు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శనం మాట్లాడుతూ మిట్టమర్రివాండ్లపల్లిలో 25 హరిజన కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా జీవనం చేస్తున్నాయన్నారు. అగ్రవర్ణ కుటుం బాలు నిత్యం దళితులపై దూషణలకు దిగుతూ, మానసికంగా వేధింపులు గురిచేస్తున్నారన్నారు. చుట్టుపక్కల మా భూములే ఉన్నాయని మీరు రాకూడదంటూ కులం పేరుతో దూషిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. మిట్టవారి వాండ్లపల్లి ఎస్సీ కాలనీకి ప్రభుత్వం కేటాయించిన దారిని ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి మా గ్రామాన్ని సందర్శించి మా సమస్యను పరిష్కరించి దారి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు గుండా మనోహర్, మల్లెల మోహన్, యమలా చంద్రయ్య మిట్టమర్రివాండ్లపల్లి చెందిన 25 కుటుంబాల గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముత్త సెల్వన్ సైకిల్ పై యాత్ర

**రామసముద్రం జనవరి 5 ప్రభాతవార్త**



దేశంలో పచ్చధనం పరిశుభ్రత వల్లనే మానవ మునుగడ సాధ్యమవుతుందని తమిళనాడు రాష్ట్రం కోయంబత్తురుకు చెందిన మత్తసెల్వన్ తెలిపారు. సోమవారం మండలం ఎస్సై ఉమా మహేశ్వర్ రెడ్డి ని కలిసి మాట్లాడారు కోవిడ్ రెండో విడత సమయంలో ఏపీ, తమిళనాడు పాటు ప్రపంచ వ్యాప్తంగా కూడా ఆక్సిజన్ కు ఇబ్బంది పడ్డారన్నారు. జనాభాకు తగినంత స్థాయిలో చెట్లు లేనందున ఆక్సిజన్ కొరత వచ్చిందని భావించి సైకిల్ యాత్ర చేస్తున్నానన్నారు. డిసెంబర్ 2027నాటికి 11లక్షలు పైగా మొక్కలు నాటాలని లక్ష్యంపెట్టుకున్నాని చెప్పారు. ప్రతి ఒక్కరూ చెట్లు నాటండి పర్యావరణాన్ని కాపాడుకుందామని తెలియజేసారు.ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి అతనిని అభినందనలు తెలిపారు .ఈ కార్యక్రంలో ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి, కానిస్టేబుల్ కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన

**పులివెందుల, జనవరి 5 , ప్రభాత వార్త :**
పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) 2005 పై సోమవా రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సమాచార హక్కు చట్టం 2005 యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు మరియు కళాశాల సిబ్బందికి ఇంచార్జ్ స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ రాజేష్ తెలియజేశారు. సమాచార హక్కు చట్టంలో ఉన్న వివిధ నిబంధనల గురించి తెలుసుకుని, దానిని వారి అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కళాశాల స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ రాజేష్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చెట్లు నాటి కాలుష్యాన్ని నివారించండి

**లక్కిరెడ్డిపల్లి: జనవరి 05 ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరూ చెట్లు నాటి కాలుష్యాన్ని నివారించాలని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ ఎస్.ఎం.డి. షఫీ నాయక్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజం వాహనాలతో వాయు కాలుష్యం జరగడం ద్వారా ప్రజలు ఎన్నో రకాల శ్వాస కోశ సంబంధ వ్యాధులకు గురవుతున్నారన్నారు. అలాగే చెట్లు నాటడం ద్వారా వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు పండించే పంటలు సస్యశ్యామలం అవుతాయని పేర్కొన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు మీ పరిసర ప్రాంతాలలో చెట్లు నాటి కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడాలని భావితరాలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అహ్మద్, మార్కెట్ యార్డు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల ఆత్మగౌరవాన్ని కించపరిచిన జగన్

**పులివెందుల,జనవరి 5 , ప్రభాత వార్త :**



వైకాపా ప్రభుత్వంలో పాస్ పుస్తకాలపై నాయకుల ఫోటోలు ముద్రించి మాజీ సీఎం జగన్ రైతుల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరించారని, కానీ నేడు కూటమి ప్రభుత్వం రైతుల భూములకు నిజమైన భరోసా కల్పిస్తూ ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తోందని మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్,లింగాల మండల కన్వీనర్ దేవిరెడ్డి సంజీవ రెడ్డి అన్నారు. సోమవారం లింగాల మండలం రామనూతల పల్లె గ్రామంలో రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కూటమి నా యకులు ముని యాదవ్, ఈశ్వర్ రెడ్డి, బాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శివ కర్జున తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ

**పెండ్లిమర్రి, జనవరి 4, ప్రభాతవార్త:**



గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం జగన్ ఫొటోతో ఉన్న పాసు పుస్తకాలు తొలగించి ప్రభుత్వం రాజముద్ర కలిగిన వాటిని ముద్రించి పంపిణీ చేయడం జరిగిందని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సమావేశానికి హాజరై ఆయన ప్రసంగించారు. రీ సర్వే పూర్తయిన గ్రామాల్లోనే రైతులందరికీ గ్రామసభ ద్వారా రెవెన్యూ వారు అందించారు. గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో, పంచాయతీ సెక్రటరీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ బాలయ్య, ఎంపీపీ వరలక్ష్మి, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, తహసీల్దార్ అనురాధ, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, డిప్యూటీ ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈపాసుపుస్తకాలు పంపిణీ

**పీలేరు, జనవరి 5 ప్రభాతవార్త:**
మండలంలోని జాండ్ల గ్రామ పంచాయతీలో రైతులకు ఈపాసుపుస్తకాలు పంపిణీ చేశారు. సోమవారం జాండ్ల గ్రామ సచివాలయంలో మన భూమి మన హక్కు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో రీసర్వే పూర్తి అయిన భూములకు సంబంధించి 711 ఈపాసుపుస్తకాలు మంజూరైనట్లు తెలిపారు. ప్రస్తుతం 200 పుస్తకాలు పంపిణీ చేశారని, ఇంకా 511 పంపిణీ చేయాల్సి ఉందని తెలిపారు.

## పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

చిన్నమండెం జనవరి 5, ప్రభాతవార్త :



మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీలో సోమవారం రాజముద్రతో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పట్టాదారు పాసు పుస్తకాలను మండల టీడీపీ అధ్యక్షుడు మూగి రెడ్డెప్ప పంపిణీ చేశారు. పలు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు మూగి రెడ్డెప్ప నేతృత్వంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామపంచాయతీ కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించి, సంక్రాంతి పండుగ వేళ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరియు ప్లాస్టిక్ రహిత పంచాయతీగా తీర్చిదిద్దాలని ప్రజలకు అవగాహన కల్పించారు. వికసిత్ భారత్ సంకల్పంతో ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేలా ప్రణాళికలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు గ్రామ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, చిన్నరెడ్డి, చిన్నప్ప, రాగునాధ, సహదేవ రెడ్డి, అశోక్, మోహనబాబు, రవి మరియు ఆ గ్రామంలోని టీడీపీ నాయకులు అందరు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తకు పరామర్శ

చిన్నమండెం జనవరి 5 ప్రభాతవార్త:



సోమవారం మండలంలోని బస్టాండ్ దగ్గర గల బీసీ కాలనీలో నివాసముండే టిడిపి మైనార్టీ కార్యకర్త షేక్ రిజ్వాన్‌కు ఇటీవల యాక్సిడెంట్ జరిగి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని మంత్రి కుమారుడు మండిపల్లి నిచ్చల్ నాగిరెడ్డి సోమవారం వారి ఇంటి దగ్గరికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెపారు. అలాగే బిసి కాలనీలో టిడిపి కార్యకర్త నాగేశ్వర్‌రావు మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మూగి రెడ్డప్ప, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు

బద్వేలు అర్బన్, జనవరి 05, ప్రభాతవార్త :



అఖిల భారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో జనవరి 11వ తేదీ ఆదివారం బద్వేలు బాలుర హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు ఒంగోలు నరసింహారెడ్డి తెలిపారు. ఈ పోటీలలో నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన మహిళలు కులమతాలకు అతీతంగా పాల్గొనవచ్చని తెలిపారు. పాల్గొనే మహిళలు రూ.100 నమోదు రుసుము చెల్లించి జనవరి 10 లోపు 7013244794 నంబర్‌కు పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. చుక్కల ముగ్గులు మాత్రమే పరిగణలోకి తీసుకోబడతాయని, విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, మిగిలిన వారికి కన్సోలేషన్ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు తుమ్మలూరు సరస్వతి, జిల్లా కార్యదర్శి మాచుపల్లి వెంకట కృష్ణారెడ్డి, బద్వేలు మండల అధ్యక్షుడు బీజీ వేముల రమణారెడ్డి, నారాయణమ్మ పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై రిలే నిరాహార దీక్ష

ముద్దనూరు జనవరి 05,ప్రభాతవార్త:



డిసిసి బ్యాంక్ సహకార సంఘం ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారం కొరకు సహకార సంఘం రాష్ట్ర యూనియన్ సభ్యుల ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి సమీపంలో ఉన్న డిసిసి బ్యాంక్ ఆవరణలో సహకార సంఘం ఉద్యోగస్తులు రిలే నిరాహార దీక్షలు చేపట్టినట్లు పేర్కొన్నారు. జిల్లా సహకార సంఘం యూనియన్ కార్యదర్శి రత్నం మాట్లాడుతూ ప్రభుత్వం దీర్ఘకాలికంగా ఉన్న సహకార ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించే వరకు ఈ దీక్షలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దనూరు సహకార సంఘం ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత వికసిత భారత్ లక్ష్యం

ముద్దనూరు,జనవరి,05 ప్రభాతవార్త:



మండల గ్రామ పంచాయతీల పరిశుభ్రత, స్వచ్ఛ సంక్రాంతి చెత్త రహిత గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దడమే వికసిత భారత్ ప్రధాన లక్ష్యం అని సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయ భవనంలో నిర్వహించిన గ్రామసభలో ఎంపీడీవో రాధాకృష్ణ వేణి, ఉపాధి హామీ పథకం ఏపీ డి రామలింగారెడ్డి అన్నారు. జాతీయ ఉపాధి పథకం పేరు మారినా విధానం ఉపయోగాలు మరియు చెత్త రహిత గ్రామపంచాయతీగా చేయుటకు గ్రామ ప్రజల సహకారం కోరుతూ ప్రతి ఇంటి నుండి తడి చెత్త మరియు పొడిచెత్త వేరు చేయడం వలన కలుగు ప్రయోజనం పై అవగాహన కల్పించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు బట్టలు ఉతుకు సబ్బులు, స్నానం సబ్బులు, గ్లోవ్స్, రేడియం జాకెట్స్ పంపిణీ చేసి సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు, భాను, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హరీష్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనరసింహులు, గ్రామ సర్పంచ్ బోనం సరళ తదితరులు పాల్గొన్నారు.

## వీబిజి రాంజీతో కూలీలు, రైతులకు లాభాలు

### పోస్టర్ల ఆవిష్కరణ. ఎంపీడీవో

కురబలకోట జనవరి 5 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విబి జి రాంజీ పథకంతో కూలీలు, రైతులకు ఎన్నో లాభాలు ఉన్నాయని కురబలకోట ఎంపీడీవో సి. గంగయ్య తెలిపారు. సోమవారం కురబలకోట గ్రామ సచివాలయంలో విబిజి రాంజీ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామ సభను సర్పంచ్ సుజాత అధ్యక్షతన నిర్వహించారు. ఈ పథకంలో పని దినాలను నూరు నుంచి 125 కు పెంచడం జరిగిందని అదే సమయంలో రైతుల వ్యవసాయ పనులకు కూలీలు కొరత నివారించడం కొరకు 60 రోజుల ఉపాధి విరామం ప్రకటించిందని ఆయన తెలిపారు. రైతులకు చాలా ఉపయోగంగా ఉంటుందన్నారు. మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల వద్ద సోమవారం అవగాహన గ్రామసభలను నిర్వహించామన్నారు. నందిరెడ్డిగారి పల్లి గ్రామసభలో ఎంపీపీ ఎంజి భూదేవి పాల్గొని ప్రసంగించారు. అంగళ్లలో సర్పంచ్ పో రెడ్డి విశ్వనాథరెడ్డి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ గ్రామసభలో ఏపీ డి నందకుమార్ రెడ్డి ,ఏపీవో సుబ్రహ్మణ్యం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హరి ,గ్రామపంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్ ఉపాధి హామీ ,సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రేపటి నుండి పాస్‌పుస్తకాల పంపిణీ

గాలివీడు, జనవరి 5(ప్రభాతవార్త):

ఈ నెల 6వ తేదీ నుండి నిర్దేశించిన గ్రామాల్లో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ భాగ్యలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6వ తేదీ మంగళవారం ఎగువగొట్టివీడు సచివాలయం, 7వ తేదీ గుండ్లచెరువు సచివాలయం, 8వ తేదీ ఉదయం పేరంపల్లి, మధ్యాహ్నం పెడకంటి కొత్తపల్లిలో పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కన్యకా పరమేశ్వరి దేవి క్యాలెండర్ ఆవిష్కరణ

మైదుకూరు, జనవరి 05, ప్రభాతవార్త:



మైదుకూరు పట్టణ నంద్యాల రోడ్డు అమ్మవారి శాలలో కన్యకా పరమేశ్వరి దేవి నూతన క్యాలెండర్‌ను మాజీ ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి ప్రసాద్ గుప్త ఆధ్వర్యంలో ఆవిష్కరించి మాట్లాడుతూ గత సంవత్సరం కూడా నూతన క్యాలెండర్ ఆవిష్కరించామని అయితే అమ్మవారి అలంకరణలతో కూడిన క్యాలెండర్ ఆర్యవైశ్యులకు అందరికి అందించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగించామన్నారు. ఈ కార్యక్రమానికి మైదుకూరు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు దరిశ సునీల్, మిట్ట సురేష్, దొంతు సుబ్బయ్య, ఎలిశెట్టి ప్రసాద్, కటకం వెంకటసుబ్బయ్య, స్థానిక ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులతో కొత్త పుంతలు తొక్కాలి

తంబళ్లపల్లె జనవరి 5 ప్రభాతవార్త ః



2026 ఆర్థిక ఏడాదిలో విబి జీ రామ్జీ పథకంలో ఉపాధి హామీ పనులు ఊపందుకోవాలని కూటమి నాయకులు టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, బిజెపి అధ్యక్షుడు రమణ, జనసేన నాయకుడు ఎద్దుల నరసింహులు ఆకాంక్షించారు. సోమవారం మండలంలోని 21 పంచాయతీలలో ఏపీవో అంజనప్ప సారథ్యంలో స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలలో కూటమి నాయకులు, అధికారులు, ఉపాధి హామీ 125 రోజులు పెంపు, ఉపాధి పనుల ముందస్తు ప్రణాళిక, ప్రతి కూలికి పని కల్పించడం, 2047 వికసిత్ భారత్ లక్ష్యసాధన పై కూలీలకు అవగాహన కల్పించారు. ఉపాధి హామీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించిన లబ్ధిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ గ్రామ సభలలో కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ అధికారులు క్షేత్ర సహాయకులు, మండలంలోని సర్పంచులు, వార్డు సభ్యులు, అధికార కూటమి నాయకులు, మహిళా సంఘాలు, రైతులు, కూలీలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం రిలే దీక్షలు

సిద్ధవటం జనవరి,5 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్, రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగులు, యూనియన్ జేఏసీ సభ్యుల పిలుపుతో సహకార బ్యాంకు ఉద్యోగుల సమస్యలపై రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. మండల కేంద్రమైన సిద్ధవటం వ్యవసాయ సహకార కోఆపరేటివ్ బ్యాంకు ఎదుట సోమవారం తమ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఈవో సుకుమార్ మాట్లాడుతూ వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ నేత గాని గురవయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగే నిరాహార దీక్షలకు సంఘీభావంగా అట్లూరు సిద్ధవటం చెర్లోపల్లి సొసైటీ ఉద్యోగులను సిద్ధవటం వ్యవసాయ సహకార కోఆపరేటివ్ బ్యాంక్ ఎదుట, 6 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని 2019 నుండి 24 వరకు మాకు రావలసిన పిఆర్సి బకాయిలు వెంటనే చెల్లించాలని జీవో నెంబర్ 36 ను కొనసాగించి ఉద్యోగ పదవి విరమణ 62 సం, అమలు చేయాలని కొన్ని ఏళ్లగా వివిధ సహకార బ్యాంకుల్లో పని చేస్తున్న ఉద్యోగులను పర్మిట్ చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అట్లూరు, సిద్ధవటం, చెర్లోపల్లి సొసైటీ ఉద్యోగులు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

రామసముద్రం జనవరి5 ప్రభాతవార్త



మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు మండల ఎస్టీయూ శాఖ ఉచితంగా స్టడీ మెటీరియల్ ను సోమవారం అందజేశారు. మండలంలోని చెంబకూరు, మట్లవారిపల్లి, రామసముద్రం, ఏపీ మోడల్ స్కూల్ , కేజీబీవీ, కేసీ పల్లి, ఉన్నత పాఠశాలల్లో 650 మంది పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా ఎస్టియు అధ్యక్షుడు శివారెడ్డి ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియాల మురళి రామసముద్రం అధ్యక్షుడు అయూబ్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో జరిగే పేద విద్యార్థులకు ఎస్టియు ఎల్లప్పుడు చేయూత ఇస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు హేమలత, ఆంజనేయులు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు ,రమేష్ బాబు, వెంకట రమణ ,మునస్వామి నాయక్ ,వేదవతి, వెంకటాచలపతి ,మస్తాన్ బి, శ్రీనివాసులు ఎస్టియు మండల ప్రధాన కార్యదర్శి రమాదేవి ఆర్థిక కార్యదర్శి సురేష్ మండల మహిళా కన్వీనర్ కుసుమ, ఎస్ టి యు , రాష్ట్ర జిల్లా నాయకులు సుబ్బారెడ్డి ,నరసింహులు, ప్రకాష్ రెడ్డి, చంగల్రాయ చారి, కేశవకుమార్, మనోహర, గోపీనాథ్, శ్రీనివాసులు, సుధాకర్, శివ శంకర , మహీధర్ రెడ్డి, మహిధర్, బాలాజీ, నాగరాజ, మధుబాబు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు రక్త పరీక్షలు

తొండూరు జనవరి 6 ప్రభాతవార్త :



తొండూరు గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినిలకు రక్త పరీక్షల నమూనాలను సేకరించి వారి యొక్క గ్రూపులను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెయింట్ జాన్స్ మెడికల్ కాలేజీ హాస్పిటల్ బెంగళూరు వారి సౌజన్యంతో కళాశాల ప్రిన్సిపల్ మురళీధర్ రావు తో కలిసి విద్యార్థినిలకు రక్త పరీక్షలు చేసి దాని ద్వారా రక్తహీనత మరియు రక్తంలో ఉండే హిమోగ్లోబిన్ శాతంను పరీక్షించి వాటి ద్వారా వచ్చే అలసట బలహీనత ఊపిరి ఆడకపోవడం నొప్పి చేతులు కాళ్లు తెల్లగా మారడం ఇలాంటి లక్షణాలను గుర్తించి వాటికి సరియైన మార్గంలో నివారణ పద్ధతులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్లబ్బులపై పోలీసుల చర్యలు అభినందనీయం

ప్రొద్దుటూరు జనవరి 5 ప్రభాతవార్త



పట్టణంలో రిక్రియేషన్ క్లబ్బుల పేరుతో జూదాలు నిర్వహిస్తున్న క్లబ్బుల పై పోలీసులు దాడులు చేస్తూ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని, ప్రొద్దుటూరు నియోజకవర్గం మహిళా మండల తరఫున పోలీసులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరులో గత రాత్రి జూదం నిర్వహిస్తున్న జార్జినల్ కారొనేషన్ క్లబ్‌లో డీఎస్పీ భావన నేతృత్వంలో పోలీసులు తనిఖీలు నిర్వహించి వారిపై కేసులు నమోదు చేయడం అభినందనీయమన్నారు. జూదాన్ని నిర్మూలించడంలో పోలీసులు తీసుకుంటున్న చర్యలకు వారికి మనస్ఫూర్తిగా ప్రొద్దుటూరు నియోజకవర్గ మహిళల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. అలాగే రాయలసీమ మరియు నెల్లూరు ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగకరమైన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేసి ఆ ప్రాంత రైతులకు సీఎం చంద్రబాబు తీరని అన్యాయం చేశారన్నారు. స్వార్థపూరిత రాజకీయాల కోసం సీఎం చంద్రబాబు నాయుడు ఆ పథకాన్ని నిలుపుదల చేసి రాయలసీమ ప్రాంత రైతుల గొంతు కోశారని మండిపడ్డారు. ఇటీవల తెలంగాణ అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి రాయలసీమ ఎత్తిపోతల పథకంపై చేసిన వ్యాఖ్యలే ప్రత్యక్ష నిదర్శనమన్నారు. సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఇంతవరకు సీఎం చంద్రబాబు ఎలాంటి సమాధానం ఇవ్వకుండా మౌనం దాల్చడం కొత్త కాదన్నారు. ముందుగా ఎత్రికల ద్వారా ఆయన అభిప్రాయాన్ని ప్రచారం చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు.

## ఉపాధి హామీ పనిదినాలు 125 రోజులకు పెంపు

గాలివీడు, జనవరి 5(ప్రభాతవార్త):



ఉపాధి హామీ పథకం కింద పనిదినాలను కేంద్ర ప్రభుత్వం 125 రోజులకు పెంచినట్లు ఎంపీడీఓ చంద్రమౌళీశ్వర్ తెలిపారు. సోమవారం మండలంలోని ఎగువగొట్టివీడు గ్రామం కస్పాలో గ్రామసభను నిర్వహించి, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వికసిత్ భారత్ – జీ రామ్ జీ కార్యక్రమంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ఉపాధి హామీ పథకంలో ప్రస్తుతం ఉన్న పనిదినాలను 100 నుంచి 125 రోజులకు పెంపు, వేతనాల చెల్లింపులో ఆలస్యం జరిగితే పరిహారం అందించేలా మార్పులు చేసినట్లు ఆయన వివరించారు. అలాగే గ్రామంలో అభివృద్ధి దిశగా మరుగుకాలువల నిర్మాణం, పాఠశాలలు, అంగన్వాడీ భవనాలు, సీసీ రోడ్లు, పంచాయతీ కార్యాలయ భవనాలు, పండ్ల తోటలు, మొక్కల పెంపకం, వ్యక్తిగత మరియు సామూహిక మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు వంటి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ గ్రామసభలో అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పేరు మార్పుపై అవగాహన

పెద్దమండెం జనవరి 5 ప్రభాతవార్త



మండలంలోని ఉపాధి హామీ రైతులకు కూలీలకు పథకం పేరు మార్పుపై అవగాహన కల్పించారు. మండలంలోని అన్ని పంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని విబిజి రాంజీ పథకంగా పేరు మార్పు జరిగినట్లు ఏపీవో సురేంద్రనాథ్ రెడ్డి అన్నారు. ఈ పథకం ద్వారా వంద రోజుల పని దినాలను 125 రోజులకు పెంచడం జరిగిందని అన్నారు దీని ద్వారా రైతులకు రోజు కూలి వేతనాన్ని కూడా పెంచడం జరిగిందని రైతులకు అవగాహన కల్పించారు. పెద్దమండెం వెలిగిల్లు కనిచర్ల అన్ని పంచాయతీలలో ఈ సమావేశాన్ని నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు ఉపాధి హామీ కూలీలు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీమంత్రి కలిసిన ఎంపీసీ మాజీ డైరెక్టర్

పీలేరు, జనవరి 5 ప్రభాతవార్త:



మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని రాష్ట్ర ఏపీఎండీసీ మాజీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి తమవంతు కృషి కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, పార్టీ పరంగా అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీఎండీసీ మాజీ డైరెక్టర్ హరీష్ రెడ్డితో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు మల్లికార్జున రెడ్డి, ద్వారకనాథ రెడ్డి, గండబోయనపల్లి శ్రీనివాసులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

## టిడిపి పార్లమెంట్ కార్యదర్శిగా ఎం.డి మస్తాన్

బి .కొత్తకోట జనవరి 5 ప్రభాతవార్త ;



పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు పసుపు జెండా మోసిన బి.కొత్తకోటకు చెందిన సీనియర్ నాయకుడు ఎం.డి మస్తాన్‌కు పార్టీ పార్లమెంట్ కార్యదర్శి పదవితో సన్మానించింది. ఈ విషయమై సోమవారం ఎండి మస్తాన్‌ను స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి టిడిపిలో కష్టపడి పనిచేసే వారికి ఫలితం ఉంటుందనడానికి ఎండి మస్తాన్‌కు పార్టీ పదవి రావడం నిదర్శనమన్నారు. ఎండి మస్తాన్ మాట్లాడుతూ ఈ పదవి దక్కడానికి సహకరించిన సీఎం చంద్రబాబు నాయుడు, పల్లం శ్రీనివాసులు, మంత్రులు లోకేష్, రాం ప్రసాద్ రెడ్డి, పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు సుఖవాసి ప్రసాద్‌బాబు, బి .కొత్తకోట నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రొద్దుటూరు అభివృద్ధి వైసీపీతోనే

ప్రొద్దుటూరు జనవరి 5 ప్రభాతవార్త



నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తోనేనని ప్రజల మనసుల్లో వరద అభివృద్ధి నిరోధకులుగా మిగిలిపోయారని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. సోమవారం తన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కేవలం బూటకపు హామీలతో గద్దె నెక్కిన కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం విస్మరించిందని, కనీసం 18 నెలల్లో ఒక్క నూతన పింఛన్ కానీ, ఒక సాగునీటి ప్రాజెక్టు కానీ పూర్తి చేయలేదని విమర్శించారు. చౌదూరు రైతులకు న్యాయం చేయని పక్షంలో న్యాయ పోరాటం చేస్తామన్నారు. తమను అభివృద్ధి నిరోధకులని ఎమ్మెల్యే అంటే అభివృద్ధి సాధకులమని ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలు అంటున్నారని తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్లు వరికూటి ఓబుల్ రెడ్డి మన్నె సత్యం శెట్టి పల్లె ప్రభాకర్ రెడ్డి రాజుపాలెం మండల కన్వీనర్ బాణా వెంకట కొండారెడ్డి పాల్గొన్నారు.

## డ్రైవర్లకు ఆరోగ్య, కంటి పరీక్షలపై అవగాహన

పులివెందుల, జనవరి 5, ప్రభాతవార్త :



రోడ్డు భద్రతా మాసం–2026 సందర్భంగా పులివెందుల ఎంవీఐ కార్యాలయంలో సోమవారం డ్రైవర్ల కోసం ఆరోగ్య పరీక్షలు మరియు కంటి పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 65 మంది డ్రైవర్లు పాల్గొన్నారు. పులివెందుల ఎల్.వి. ప్రసాద్ కంటి వైద్య సంస్థ ద్వారా పాల్గొన్న డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రతి డ్రైవర్‌కు స్క్రీనింగ్ నివేదికలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంవీఐ, పులివెందుల, ప్రభుత్వ వైద్యులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ హాజీవలి, ఏపీఎస్ఆర్టీసీ డీఎం ప్రేమ్ కుమార్, ఎల్వీ ఆసుపత్రి అడ్మిన్ కోటి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రైవర్లందరికీ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదు అని కారు నడిపే సమయంలో సీటుబెల్ట్ కచ్చితంగా పెట్టుకోవాలి అని మరియు ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్లు ధరించాలని అధిక వేగంతో వాహనాలను నడపరాదు అని పై జాగ్రతలు పాటించకపోయిన ట్రాఫిక్ నియమాలు పాటించకపోయిన మన నిండు ప్రాణాలు కోల్పోవడంతో పాటు ప్రయాణించే ప్రయాణికుల ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది అని డ్రైవర్లకు జాగ్రత అంశాలపై సూచనలు ఇచ్చారు.

## కాశీవిశ్వేశ్వరస్వామికి విశేష పూజలు

చౌడేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త



చౌడేపల్లి పరిధిలోని చిన్నకొండామర్రి అగ్రహారం వద్దగల శ్రీవిశాలాక్షి సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. కార్తీకపౌర్ణమి సందర్భగా ఉదయాన్నే ఆలయంలో ప్రధానార్చకులచే అభిషేక ప్రియునికి పంచామృతాభిషేకం అనంతరం వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ నిర్మాణదాత మనోహర్ ఆధ్వర్యంలో భక్తులకు పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు. కాగా దారి, విద్యుత్ సౌకర్యం లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## ఉపాధి అవకాశాలతో ఆర్థికాభివృద్ధి

చౌడేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచడానికి, మౌళిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు వికసిత్ భారత్–జీరాంజీ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు పరస్తున్నట్లు పలువురు వక్తలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని 19పంచాయతీల కేంద్రాల్లో గ్రామసభలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలు, మహిళలకు లాభం చేకూరే విధంగా కేంద్ర ప్రభుత్వం పథకాన్ని రూపొందించారన్నారు. వీబీ జీరామ్‌జీ చట్టం ద్వారా పేదల ఆదాయాన్ని 25శాతం పెంచుతూ నీటి భద్రత, మౌళికవసతులు, జీవనోపాధి, వాతావరణ స్థిరత్వం వంటి 4కీలక రంగాల్లో శాశ్వత ఆస్తులను సృష్టిస్తుందన్నారు. అనంతరం ఉపాధి కూలీలకు కల్పించాల్సిన 125పనిదినాలను గురించి వివరించారు. ఆయా పంచాయతీలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, తేదేపా నాయకులు పాల్గొన్నారు.

## ముగ్గురిపై అట్రాసిటీ కేసు నమోదు

చౌడేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త

ముగ్గురు వ్యక్తులపై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు మండలంలోని పెద్దకొండామర్రికి చెందిన శ్రీదేవీ, రాజేష్‌రెడ్డిలు చౌడేపల్లి చర్చి పక్కనే పెయింట్ దుకాణం నిర్వహించుకొంటున్న గంగాధరంపై దాడి చేసి దుకాణంలోని పెయింట్ డబ్బాలను ఎత్తుకెళ్ళడమే కాకుండా తాళాలు వేసారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిద్దరితోపాటు సహకరించిన ఆటోడ్రైవర్ చిన్నకొండామర్రి చెంగల్రాయుడులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

## సమస్యల పరిష్కారానికి మరింత చొరవ

పుంగనూరు జనవరి 5 ప్రభాతవార్త



రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మరింత చొరవ అవసరమని తాసిల్దార్ రాము అధికారులకు సూచించారు. సోమవారం సర్వేయర్లు, వీఆర్వో వీఆర్ ఏలతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు ప్రజల నుంచి వచ్చిన భూ వివాదాలు, పట్టాదారు పాసు పుస్తకాలు, రికార్డుల సవరణలు, సర్వేకు సంబంధించిన అర్జీలను పరిశీలించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

చాపాడు. జనవరి 5. ప్రభాతవార్త :



మండలంలోని పల్లవోలు కాశినాయన వృద్ధాశ్రమం నందు సోమవారం ప్రొద్దుటూరుకు చెందిన శివపురం వెంకటేశ్వర్లు మంజుశ్రీల సహకారంతో రోటరీ క్లబ్, కశెట్టి పాఠశాల ఉపాధ్యాయులు, ఆర్యవైశ్య సభ ఉద్యోగులవర్గం ఆధ్వర్యంలో సోమవారము వృద్ధులకు ఉన్నిదుప్పట్లు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పితృ సమానులైన అనాధలకు, వృద్ధులకు ఇలాంటి సేవ భాగ్యం కలగడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సివి రాజగోపాల్ రెడ్డి, రోటరీక్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీధర్ శర్మ, దొంతుబాలాజీ, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ జిరామ్‌జి

గోపవరం. జనవరి. 5. ప్రభాతవార్త.



పంచాయతీలో 05వ తేది నిర్వహించబడిన ప్రత్యేక గ్రామ సభ యందు ప్రత్యేక పారిశుద్యము మరియు "వికసిత్ భారత్ జి రామ్ జి" లో భాగముగా గ్రామీణ ఉపాధి కూలీలకు మెరుగైన 125 రోజుల పనిదినములను ఏర్పాటు చేయుటకు ప్రత్యేక గ్రామ సభలను ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమము నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయతీ కార్యదర్శి, గ్రామంలో వున్న ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు మరియు సచివాలయపు సిబ్బంది వారితో కలసి పాల్గొనడము జరిగినది. అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపియున్నారు.

## చెత్తరహిత గ్రామాలే లక్ష్యం : ఎంపిడిఓ

పీలేరు జనవరి 5 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న ఎంపీడీవో శివ శంకర్

గ్రామీణ ప్రాంతాల పంచాయతీల్లో ఘన వ్యర్థాలు నిర్వహణ అమలుచేసి చెత్తరహిత పరిశుభ్రతమైన గ్రామాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీలు కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని పీలేరు మండల ఎంపీడీవో శివ శంకర్ తెలిపారు సోమవారం పీలేరు మండలం దొడ్డిపల్లి గ్రామం సచివాలయంలో గ్రామ ప్రజలు రైతులు సంబంధిత అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు దొడ్డిపల్లి టిడిపి ఇన్చార్జ్ నారే సతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి సిగ్బతుల్లా, జనసేన పార్టీ పీలేరు మండల అధ్యక్షులు మోహన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు, కూటమి శ్రేణులు గ్రామ ప్రజలు రైతులు సచివాలయ సిబ్బంది, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కూలీకి ఉపాధి పని కల్పించడమే ధ్యేయం

లక్కిరెడ్డిపల్లి : జనవరి 05 ప్రభాతవార్త



ప్రతికూలీకి ఉపాధి పని కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని పంచాయతీ కార్యదర్శి నరసింహులు పేర్కొన్నారు. మండలంలోని సంక్రాంతికి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 16 గ్రామపంచాయతీలో ఆయా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి వికసిత్ భారత్ జి రామ్ జి అనే పేరు ప్రవేశపెట్టిందని కూలీలు ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే వంద రోజులు ఉన్న పనులను 125 రోజులకు ప్రభుత్వం పెంచిందని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా సంక్రాంతి లోపు ప్రతి గ్రామం స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆయా గ్రామ ప్రజా ప్రతితులకు అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ రెడ్డెయ్య యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫినాయక్, సర్పంచ్ చంద్రాయుడు, ఉప సర్పంచ్ రాజారెడ్డి, ఆసుపత్రి కమిటీ సభ్యులు వెంకట్రామరాజు, భాస్కర్‌రెడ్డి, మైనార్టీ నియోజవర్గ ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్, విజయభాస్కర్, సాదుల్లా, పంచాయతీ సెక్రెటరీ, సిబ్బంది, పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో పరిష్కారం

### జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్



అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

**మదనపల్లె, జనవరి 5 ప్రభాతవార్త :**

ప్రజాసమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)లో వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. సోమవారం అన్నమయ్య జిల్లా మదనపల్లె కేంద్రంగా ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా మదనపల్లె కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో జిల్లాలోని వివిధ మండలాల నుండి ప్రజలు వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లె సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా రెవెన్యూ అధికారి మదుసూదన్‌రావులు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్జీలను త్వరగా పరిష్కరించేలా అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. పిజిఆర్ఎస్ అర్జీలకు ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడి పెండింగ్ పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. డివిజన్, నియోజకవర్గ, మండలస్థాయి ప్రత్యేక అధికారులకు కేటాయించేలా మండలాలు, గ్రామాల్లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. సుమారు 281 అర్జీలను జిల్లాకలెక్టర్ స్వీకరించారు. జిల్లాలోని 25మండలాల నుంచి వచ్చిన అర్జీదారులకు తాగునీరు, నీడ సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్వేపిడి భరత్‌కుమార్, ఆయా శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు



విజేతలకు బహుమతి అందచేస్తున్న దృశ్యం

**పీలేరు జనవరి 5 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండల పరిధిలోని గండబోయినపల్లి టోల్ ప్లాజా సమీపంలోని మైదానంలో సోమవారం గండబోయినపల్లి ప్రీమియర్ లీగ్ (జి.పి.ఎల్) సెషన్1 ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాల్మీకిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి హాజరై బ్యాటింగ్ చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో ఇలాంటి క్రికెట్ లీగ్‌లు ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా అందిస్తాయన్నారు. ఈ జి.పి.ఎల్ టోర్నమెంట్‌కు మొత్తం 18 జట్లు నమోదు చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 14వ తేదీ వరకు మ్యాచ్‌లు కొనసాగనున్నాయి. మొదటి రోజైన సోమవారం ప్రారంభ మ్యాచ్‌గా ఎస్.ఎం.టి లెవెన్స్ జట్టు, ఎం.కె.పి లెవెన్స్ బ్లాక్ బస్టర్ టీంబి మధ్య పోటీ జరిగింది. ఈ మ్యాచ్‌లో ఎస్.ఎం.టి లెవెన్స్ జట్టు 20 పరుగుల తేడాతో విజయం సాధించి శుభారంభం చేసింది. జి.పి.ఎల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ పులి సత్యనారాయణ రెడ్డి, వాల్మీకిపురం మండల ఏఎంసి చైర్మన్ చంద్రమోళి, టీడీపీ మండల అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, చింతపర్తి సర్పంచ్ శేషాద్రి రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు కేవీ రెడ్డి, చంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, అలాగే లీగ్ ఆర్గనైజర్స్ దొరబాబు రెడ్డి, మొహమ్మద్, శ్రావణ్, షేక్, అభి, ముబారక్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో క్రికెట్ అభిమానులు, గ్రామస్తులు హాజరై మ్యాచ్‌లను ఆసక్తిగా వీక్షించారు.

## స్క్రబ్ టైఫస్ అంటువ్యాధి కాదు

**సదుం జనవరి 6 ప్రభాతవార్త**



స్క్రబ్ టైఫస్ వ్యాధి అంటువ్యాధి కాదని ఈ వ్యాదిపై ప్రజలు అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. మండలంలోని చెరుకు వారి పల్లి పీహెచ్సీ పరిధిలోని పొట్టెం వారి పల్లిలో నిర్వహిస్తున్న 104 సేవలలో భాగంగా స్థానిక పి.హెచ్‌సి. వైద్యులు డాక్టర్ చరణ్ ఆధ్వర్యంలో ప్రజలకు స్క్రబ్ టైఫస్ వ్యాధి మరియు డెంగీ జ్వరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ అనేది ఒక చిగ్గర్ (పొద పురుగు) అనే చిన్న పురుగు కాటు వల్ల వచ్చే ఇన్ఫెక్షన్. ఇది సాధారణంగా పొలాలు, గడ్డి, పొదలు, పశువుల, గొర్రెల పాకలు వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుంది. కాటు వేసిన చోట నల్ల మచ్చ, సిగరెట్ తో చర్మం పై కాల్చినపుడు ఏర్పడే మాదిరి నల్ల మచ్చ (ఎస్కార్) ఏర్పడుతుంది. మరియు తీవ్రమైన జ్వరం తలనొప్పి, శరీర నొప్పులు, నకడరాల నొప్పులు ఉంటాయనీ ఊపిరి తీసుకోవడం లో ఇబ్బంది, బలహీనత, అలసిపోవడం. దగ్గు, మెడ దగ్గర శోషరస గ్రందుల వాపు వచ్చుట,ఈ వ్యాధి వల్ల ఊపిరి తిత్తులు, కిడ్నీ, మెదడు పనిచేయడం లో మందకోడి గా ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేసి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు నీలకంఠ, సిహెచ్‌ఓ. జానకి, ఏ. ఎన్. ఎమ్. సరస్వతి, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు శ్రీరజని, లీలావతి, 104వాహన సిబ్బంది ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం



**పులివెందుల, జనవరి 5, ప్రభాతవార్త :**

పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు "జాతీయ సేవా పథకం" లో భాగంగా నాల్గవ రోజు లింగాల మండలం పెద్ద కుడాల గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. నాల్గవ రోజు అనంతరం గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. కళాశాల నిర్వహించిన పశు వైద్య శిబిరం కార్యక్రమానికి లింగాల పశు వైద్య అధికారి డాక్టర్ ఎన్.ఎస్. మంగేష్, పశు వైద్య సహాయకులు నాగా నాయక్, నరేంద్ర విచ్చేశారు. ఈ పశు వైద్య శిబిరంలో గొర్రెలకు నట్టల నివారణ మందు తాగించారు, ఆవులకు గర్భ నిర్ధారణ పరీక్షలు చేశారు, గ్రామంలో కోళ్లను కూడా పరిశీలించారు. కొన్ని పశువులకు ఆరోగ్య పరంగా తీసుకోవలసిన జాగ్రత్తలు గ్రామస్తులకు తెలియజేశారు. అనంతరం స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదాన ప్రాంగణంలో ఉన్న మొక్కలకు పాదులు తీసి అడ్డుగా ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమం అధికారి ఇంజినీర్ నజ్మా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి తమ పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకము కార్యక్రమ అధికారులు ఇంజినీర్ నజ్మా, డాక్టర్. జయమ్మ, అధ్యాపకులు డాక్టర్ సాయి శ్రీనివాస్, ఎన్.వి.సుబ్బారెడ్డి, కె.సుబ్బారెడ్డి, నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు, గ్రామస్తులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి

**కడప, జనవరి 05 ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నకు అధిక ప్రాధాన్యతనిస్తూ నిర్వహిస్తున్నదని,సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం తగదని ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని జిల్లా కలెక్టరు డాక్టర్ శ్రీధర్ చెరుకూరి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు వారితో పాటు డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు ఈ వేదిక ద్వారా అంతే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలనన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలనుపరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. పిజిఆర్ఎస్‌లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలని, జిల్లా అధికారులకు అందిన అర్జీలను పరిష్కరించేందుకు సమయం కేటాయించి సమీక్ష చేయాలన్నారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీలను స్వీకరించారు.

## ప్రశ్నించలేని మౌఖిక సాక్ష్యాలు వైద్య పరీక్షల్లో ధృవీకరించబడితే, హత్యాయుధ స్వాధీనం కీలకం కాదు

### (హత్యా నేరాన్ని ధృవీకరిస్తూ సుప్రీం కోర్టు తీర్పు)

**బద్వేలు లీగల్, జనవరి 05 ప్రభాతవార్త :**

2011 సంవత్సరం నుండి పెండింగులో వున్న డబుల్ మర్డర్ వ్యాజ్యములో నలుగురు వ్యక్తులను దోషులుగా నిర్ధారించి శిక్షను విధించడాన్ని తే. 28-10-2025 దీన దేశ అత్యున్నత న్యాయస్థానం సమర్థిస్తూ ముద్దాయిల క్రిమినల్ అప్పీలును తిరస్కరించడమే కాక ఎఫ్.ఐ.ఆర్ ను నమోదు చేయడంలో జ్యాప్యం, ఆయుధాలను స్వాధీనం చేసుకోకపోవడం జరిగినప్పటికీ ప్రాసిక్యూషన్ కేసు ప్రత్యక్ష సాక్షుల సాక్ష్యంపై ఆధారపడి ఉందని ఈ సందర్భంగా న్యాయస్థానం గుర్తు చేసింది. " రుజువులు స్థిరంగా ఉన్నాయి అప్పీలుదారులు తెలిసి ఉద్దేశ్యపూర్వకంగా ప్రమాదకరమైన ఆయుధాలతో ఫిర్యాదుదారు పక్షంపై దాడి చేశారని వైద్య ఆధారాల ద్వారా ధృవీకరించబడింది" అంటూ జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం నాన్కొను ఎదిరి స్టేట్ అఫ్ ఉత్తరప్రదేశ్ (2016) కేసును ఆధారంగా చేసుకుని న్యాయస్థానం ఈ తీర్పును వెలువరించింది. " పైన పేర్కొన్న చర్చ ద్వారా ప్రస్తుత అప్పీలుదారులు తమ ఉమ్మడి లక్ష్యం కోసం చట్టవిరుద్ధమైన సమావేశాన్ని ఏర్పాటు చేశారనే విషయంలో మాకు ఏలాంటి సందేహం లేదు. ఇంచ, ధరమ్‌వీర్ అనే వ్యక్తులు పదునైన ప్రాణాంతక ఆయుధాలతో కాచుకుని యుండి బ్రహ్మం సింగ్, దిలేరామ్ లను హత్య చేశారు. ఆదే క్రమంలో బంగల్ సింగ్‌ను కూడా గాయపరిచారు. ఆ గాయాల కారణంగా అతడు మరణిస్తే ఆ హత్యకూ తామే దోషులుగా నిర్ధారించబడతారని పూర్తిగా తెలిసే, వారు గాయపరిచారు" అని న్యాయస్థానం తెలిపింది. ప్రశ్నించలేని మౌఖిక సాక్ష్యాలు ఉంటే, వైద్య పరీక్షల్లో ఆ సాక్ష్యాలు ధృవీకరింపబడితే, హత్యకు ఉపయోగించిన లేదా హత్య చేసిన హత్యాయుధాన్ని స్వాధీనం చేసుకోకపోవడం అనేది ప్రాసిక్యూషన్ కేసును గణనీయంగా ప్రభావితం చేయదని నాన్కొను కేసులో సుప్రీంకోర్టు సుస్పష్టంగా పేర్కొన్నది, అప్పీలుదారులు లొంగిపోవాలని కూడా కోర్టు ఆదేశించింది. వారికి మంజూరు చేసిన బెయిల్‌ను కూడా రద్దు చేసింది. అప్పీలుదారులు ఏదైనా ఉపశమనం పొందాలనుకుంటే దానిని తగిన స్థాయి అధికారి రాష్ట్రంలో అమలులో ఉన్న విధానం మేరకు ఖచ్చితంగా పరిగణిస్తారని తెలుపుతూ హత్యకు ప్రత్యక్ష ఆధారాలుంటే ఆయుధాల స్వాధీనము కీలకం కాదంటూ హత్యా నేరాన్ని ధృవీకరిస్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ తీర్పును వెలువరించింది. ( ఓంపాల్ డి.ఓ.ఆర్.ఎస్. ఎదిరి స్టేట్ ఆఫ్ యుపి ప్రెజెంట్ ఉత్తరాఖండ్ స్టేట్ క్రిమినల్ అప్పీల్ నెం. 1624/2011)

## సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి



**రామసముద్రం జనవరి 5 ప్రభాతవార్త**

మండల నాయకులు ప్రతి రోజూ తమ పరిధిలోని గ్రామ సచివాలయానికి వెళ్లి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి ఎమ్మెల్యే షాజహాన్ భాషా పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌డేలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించారు. వినతులను సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లె జిల్లా కావడం సంతోషకరమని,తాను మదనపల్లెలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, మండల స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని నాయకులు,కార్యకర్తలకు సూచించారు.అనంతరం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలను పరిశీలించి,పాటశాల మౌలిక వసతులు గూర్చి ఆరా దిశారు. పాటశాల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. దిగువ పేటలో ఈ నెల 7,8 తేదీల లో జరుగనున్న ఇస్తిమా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం మత పెద్దలు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణం రాజు, తిప్పన్న, స్థానికం రాజేష్, శివారెడ్డి, పాఠశాల చైర్మన్ చాన్ బాషా, ఒంటెల అల్తాఫ్ బాషా, ఏపి మోడల్ స్కూల్ చైర్మన్ బాలాజీ, ఇంజం ఆనంద్, మహేష్ రెడ్డి, ఎంపిడిఓ లతీఫ్ ఖాన్,ఎస్సై ఉమా మహేశ్వర్‌రెడ్డి, ఏఈ మస్తాన్ పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజ నిర్మాణం సాధ్యం



**బద్వేలు, జనవరి 6, ప్రభాతవార్త**

ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందించాల్సిన అవసరం ఉందని ఆర్ ఎస్ ఫౌండేషన్ సలహాదారులు, ఎన్‌టిఏ రాష్ట్ర నాయకులు రవిశంకర్ పేర్కొన్నారు. బద్వేలు మండలం నందిపల్లె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు ఆర్ ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజన ప్లేట్లు, వాటర్ బాటిల్స్, విద్యాసామాగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలకు మాత్రమే పరిమితం కాకుండా నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందించేలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిన్న కేశంపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. పెంచలయ్య మాట్లాడుతూ, విద్యార్థులు చిన్న వయస్సు నుంచే పరిశుభ్రత, క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు చేయూతనందిస్తున్న ఫౌండేషన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు సాహిత్య సుధారాణి, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ప్రభుత్వం

**సుండుపల్లి, జనవరి 05,ప్రభాతవార్త :**

మండల పరిధిలోని పెద్దినేని కాలవ గ్రామపంచాయతీ సచివాలయం నందు రీ సర్వే జరిగిన గ్రామాలలో పట్టాదారులకు ప్రభుత్వ రాజ ముద్ర కలిగిన పాసు పుస్తకముల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు, మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు డిప్యూటీ తహసీల్దార్ వినిత్ కుమార్‌రెడ్డి, విఆర్ఓ, విఆర్ఓ, మరియు మండల తెలుగుదేశం కార్యకర్తల సమక్షంలో పట్టాదార్ పాసుపుస్తకాలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. డిప్యూటీ తాసిల్దారు మాట్లాడుతూ అసైన్మెంట్ భూములు అంటే ఏమిటి వాటి పరిష్కారం ఎలా చేయాలి డాటెడ్ ల్యాండ్ భూములు అంటే ఏమిటి వాటికి పరిష్కారం ఇంకా అనేక రకాల భూముల గురించి ప్రజలకు క్షుణ్ణంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోళ్ల ఫారం వెంకటరామరాజు, ఎక్స్ సర్పంచ్ రాజ గోపాల్, ఎక్స్ సర్పంచ్ సుబ్బరామరాజు, పెద్దనేని కాల్వ గ్రామపంచాయతీ టిడిపి నాయకులు ఓబులయ్య నాయుడు,సుదీర్ నాయుడు, ఖాదర్ వలీ , ప్రతాప్ రెడ్డి, జనసేన నాయకులు రెడ్డిరాణి, శ్రీనివాసులు పాల్గొన్నారు.



## విద్యుత్ చార్జీల తగ్గింపు నిర్ణయం హర్షనీయం

**బద్వేలు, జనవరి 6, ప్రభాతవార్త**



ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయం దేశంలోనే తొలిసారిగా విద్యుత్ ఛార్జీల తగ్గింపుగా నిలిచిందని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి రితేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్యాయంగా విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారీ ఆర్థిక భారం మోపారని విమర్శించారు. 2019 తరువాత రాష్ట్ర విద్యుత్ రంగం పూర్తిగా అస్తవ్యస్తమై, విద్యుత్ సంస్థలు తీవ్ర నష్టాల్లోకి వెళ్లాయని, పదే పదే ఛార్జీలు పెంచడం వల్ల సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు సంస్కరణలు చేపడుతూ, ప్రజలకు ఉపశమనం కలిగించేలా విద్యుత్ ఛార్జీల తగ్గింపు నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రికి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, కూటమి ప్రభుత్వానికి బద్వేల్ నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్సారైటీ విద్యార్థులకు ఉద్యోగాలు

**ప్రొద్దుటూరు క్రైం, జనవరి 4, ప్రభాతవార్త:**



సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం మలేషియాకు చెందిన ప్రముఖ కంపెనీ స్నూర్ ఇంటర్నేషనల్ ఎల్ఎల్‌సీ అనే కంపెనీ వారు బీటెక్ చివరి సంవత్సరం అన్ని బ్రాంచుల విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఉద్యోగాలకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో సీఎస్ఈ నందు మహ్మద్ జాఫర్, యు.శివతేజ, డి.శ్రేయ, సయ్యద్ సమీర్, హుసేన్, ఈసీఈ నందు షేక్ మహ్మద్ తౌసీఫ్ మొత్తం 5 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ.6లక్షల వేతనం ఇవ్వడం జరుగుతుందని టీపీవో డా. ముస్తఫా తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.వెంకటేశ్వరరెడ్డి, హెచ్ఓడీలు, అధ్యాపకులు అభినందించారు.

## వికసిత్ భారత్ ఉపాధి పై గ్రామసభ




**దువ్వూరు, జనవరి 05, ప్రభాతవార్త:**

దువ్వూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక తెలుగు గంగా బంగ్లాలో వికసిత్ భారత్, ఉపాధి జీవనోపాధి హామీ మిషన్ పై గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో 2025-26 సంవత్సరానికి సంబంధించి జమ, ఖర్చులు తదితర వాటిని గురించి వివరించారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో వికసిత్ భారత్, ఉపాధి జీవనోపాధి హామీ మిషన్ పై చర్చించారు.ఈ పథకంలో భాగంగా ప్రతి శ్రామికునికి 125 రోజుల ఉపాధి హామీ అలాగే నిరుద్యోగ భృతి కోసం మెరుగైన ఏర్పాటు, సమయానికి కూలి డబ్బులు చెల్లింపు ఉంటుందన్నారు. ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ వికసిత్ భారత్ ఉపాధిపై ఆలస్య చెల్లింపులకు కూడా పరిహారం ఉంటుందన్నారు. గ్రామసభ ద్వారా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలను తయారు చేయడం, గ్రామీణ ఉపాధికి మెరుగైన హామీ ఇవ్వడం, స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ సంక్రాంతిపై గ్రామ సభ నిర్వహించడం వంటి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు 29 సేవలు అందుతున్నాయని వాటిని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. వ్యవసాయ విస్తరణ, మైనర్ ఇరిగేషన్, మంచినీరు, రోడ్లు మరియు రహదారులు వంటివి ప్రభుత్వం ద్వారా అందుతున్నాయన్నారు. అందుకు ప్రజలు చేయవలసిన పని గ్రామాన్ని చెత్త రహిత గ్రామంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంజీవరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు హరికృష్ణ, వెంకట రమణారెడ్డి, ఉపాధి హామీ ఏపీఓ లక్ష్మీ నారాయణ, సర్పంచ్ చంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై జరిగే నేరాల గురించి అవగాహన

**కలికిరి, జనవరి 4, ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కనుబిల్లి మరియు రాయచోటి డీఎస్పీ ఎంఆర్ కృష్ణ మోహన్ ఆదేశాల మేరకు కలికిరి అప్ గ్రేడ్ పోలీసు స్టేషన్ ఎస్సై పీవీ రమణ, కలికిరి మండలం, మహల్ గ్రామంలోని ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కాలేజీలో మహిళలపై జరిగే నేరాల గురించి, మైనర్ డ్రైవింగ్ గురించి, డ్రగ్స్ మరియు గంజాయి వాడకం ఎంత ప్రమాదం అని, శక్తి యాప్ యొక్క ఉపయోగాల గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, శక్తి టీం సభ్యులు, కానిస్టేబుళ్లు శోభ, దుర్గా, కల్పన, జూనియర్ కాలేజీ సీనియర్ లెక్చరర్ నాగసురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏక్‌భారత్ శ్రేష్ఠభారత్ కార్యక్రమం



**జమ్మలమడుగు, జనవరి 4, ప్రభాతవార్త:**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దొమ్మరనంద్యాలలో సోమవారం ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాలను నిర్వహిండం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.సి.నరసమ్మ తెలిపారు. పంజాబీ భాషలోని కొన్ని పదాలను, వాక్యాలను విద్యార్థులకు తేజిందర్ సింగ్ నేర్పించారు. భాంగ్రా నృత్యాలు, పంజాబీ పాటలు పంజాబ్ నాంబీ వచ్చిన విద్యార్థులు అభినయించారు. ఇందులో పిల్లలు ఆసక్తిగా పాల్గొన్నారు. పంజాబీ భాషకు చెందిన అక్షరమాల చార్టు, చిన్న చిన్న పదాలకు సంబంధించిన చార్టులు ప్రదర్శించడం జరిగింది. చిన్న వాక్యాలు గల పుస్తకాలను విద్యార్థులు ఆసక్తిగా చూశారు. పంజాబీ భాషను విద్యార్థులు నేర్చుకుంటామని ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమంలో కె.హరిమధుసూదనరావు, కిశోర్, భాస్కర్, ఇమిలీ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఆర్డీవో



**మైదుకూరు, జనవరి 05, ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం మైదుకూరు పట్టణ వనిపెంట రోడ్డు తెలుగు గంగ కాలనీలో ఉన్న తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రజలు పాల్గొని వినతులు అందించారు. కార్యక్రమంలో బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, మండల తహసిల్దార్ రాజ సింహ నరేంద్ర పాల్గొని ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ రెవెన్యూ క్లినిక్ అర్జీల స్వీకరణలో పాల్గొని మాట్లాడుతూ ప్రజల నుండి అనేక రకాల భూ సమస్యల వినతి పత్రాలు రావడంతో ఆర్డీవో చంద్రమోహన్, తాసిల్దారు రాజసింహ నరేంద్ర సమక్షంలో వీలైనంతవరకు ప్రజలను పదేపదే ఆఫీసుల చుట్టూ తిప్పుకోకుండా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ క్లినిక్‌లు రెవెన్యూ శాఖ పనితీరులో పారదర్శకతను పెంచడం సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భూ పరిపాలనను ప్రక్షాళన చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, కార్యాలయం సిబ్బంది, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యక్రమానికి శ్రీకారం



సమావేశంలో మాట్లాడుతున్న ఈవో బ్రహ్మానందరెడ్డి

**పీలేరు జనవరి 5 ప్రభాతవార్త:**

క్షేత్రస్థాయిలో స్వచ్ఛభారత్ పంచాయతీలుగా తీర్చి దిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పీలేరు పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానంద రెడ్డి అన్నారు. పంచాయతీ కార్యాలయంలో కూటమి శ్రేణులు, సచివాల సిబ్బంది, పంచాయతి కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రత కోసం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్నారని చెత్తరహిత గ్రామపంచాయతీ అనే ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. గ్రామంలో ఉన్న శాశ్విత సమస్యలకు పరిష్కారం కోసం ప్రజల భాగస్వామ్యంతో శాశ్వత స్వక్షతకు ప్రభుత్వం ఈ కార్యక్రమం తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా పంచాయతీల్లో పారిశుద్ధ కార్యక్రమాల మెరుగునకు, విద్యుత్ సమస్యలు, తాగునీటి పథకాల నిర్వహణకు కూటమి ప్రభుత్వం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు ఏఎంసీ చైర్మన్ పురం రామమూర్తి,మాజీ జడ్పిటిసి రెడ్డి భాష, మాజీ మండల అధ్యక్షులు ఎన్ అమర్నాథ్ రెడ్డి, ప్రముఖ నేత పోలిశెట్టి సురేంద్ర, (సాపల సూరి) దేవి రెడ్డి రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కోసం

## సబ్ కలెక్టర్ స్థల పరిశీలన



**నందలూరు, జనవరి 5 ప్రభాతవార్త :**

మండలంలోని నల్ల తిమ్మయ్య గారి పల్లె గ్రామపంచాయతీ ఎల్లంరాజు పల్లి గ్రామంలో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కోసం రాజంపేట సబ్ కలెక్టర్ భావన సోమవారం నాడు స్థల పరిశీలన గావించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు సవితమ్మ, జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ముఖ్యమైన అధికారులు నాయకులు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె అధికారులను సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కే ఆర్ ఎం ప్రసాద్, తాసిల్దార్ అమరేశ్వరి, ఆర్ఐ సుశీల్ కుమార్ పాల్గొన్నారు.

## కూటమి నాయకులు సంబరాలు

**ములకలచెరువు, జనవరి 5, ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లె ఏర్పాటు చేయడంతో తంబళ్లపల్లె అన్ని రంగాలుగా అభివృద్ధి చెందుతుందని తంబలపల్లి జనసేన ఇంచార్జ్ సాయినాథ్, సింగల్ విండో చైర్మన్ గుత్తికొండ త్యాగరాజు, జిల్లా కార్యదర్శి సురేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మొలకలచెరువు మూడు రోడ్లు కూడలిలో మదనపల్లె జిల్లా ఏర్పాటు కావడంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు కూటమి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కేక్ కోసి నాయకులకు కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనార్దన్ రెడ్డి, కె.వి రమణ, పాస్టర్ శ్రీనా, మూగి రవిచంద్ర, చాంద్ భాషా , రమణారెడ్డి, అశోక్, చంద్ర, బుర్రరమణ, భజంత్రీ రామానుజులు నాయకులు పాల్గొన్నారు.

